# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 4 నవంబర్ 2023 : పేజీలు 12


## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఇఓ



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లా వ్యాప్తంగా 1361 పాఠశాలలో 3 ,6 మరియు 9 చదివే 33,690 మంది విద్యార్థులకు ఈరోజు స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష నిర్వహించడం జరుగుతుంది.దీనిలో భాగంగా చాపాడు మండలంలోని కేజీబీవీ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవ రెడ్డి మరియు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి సందర్శించి పరీక్ష జరిగే విధానాన్ని పరిశీలించడం జరిగింది.విద్యార్థులు స్టేట్ ఎడ్యుకేషనల్ అచ్యుమెంట్ సర్వే కు సంబంధించి ఓఎంఆర్ సీట్లో వివరాలు ఎలా నింపారు. విద్యార్థి ప్రశ్నావళి, టీచర్ ప్రశ్నావళి మరియు పాఠశాల ప్రశ్నావళి వంటి అన్ని విషయాలను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.సీస్ సర్వేలో భాగంగా నిర్వహించే పరీక్ష ద్వారా విద్యా ర్థుల అభ్యసన సామర్థ్యాల అంచనా వేసేందుకు వీల వుతుంది. సర్వే ఫలితాలను బట్టి బోధన అభ్యసనాలను పెంపొందించేందుకు ప్రణాళికలను రూపొందించొచ్చు. అదేవిధంగా ఆయా తరగతి గదులలో విద్యార్థులకు పాటు కూర్చొని ఉపాధ్యాయుల విద్యా బోధన సరళిని పరిశీలించారు మరియు జగనన్న గోరుముద్ద ద్వారా పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్ నాయక్, కేవీబీవీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతాంగంపై ముఖ్యమంత్రికి కనికరం లేదు

**-పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**



**పులివెందుల మేజర్ న్యూస్:** జిల్లా రైతాంగం పై ముఖ్యమంత్రికి ఏమాత్రం కనికరం లేదని వాటికి నిదర్శనమే కడప జిల్లాలో ఒక్క కరువు మండలం కూడా లేకపోవడమేనని పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు టిడిపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ప్రభుత్వం ప్రకటించినటువంటి కరువు మండలాలపై ఆయన ఆవేదనను మరియు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన టువంటి కరువు మండలాలలో జిల్లాలో ఒక్క కరువు మండలం కూడా లేకపోవడం దుర్మార్గమని జిల్లాలో ఖరీఫ్‌సీజన్ ముగిసేనాటికి వర్షపాతంలేక వేసిన పంటలు ఎండి పోతున్నటువంటి పరిస్థితులు నెలకొన్నాయని ఈ పరిస్థితులను గమనించిన మిగతా 2లో

### పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన

## మండల స్థాయి స్పందన

**- కలెక్టర్ గిరీష పి.ఎస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఏళ్ల తరబడి పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు మండల స్థాయి స్పందన పరిష్కారం చూపించిందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలికిరి లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధ్యక్షతన మండల స్థాయి "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ది అందిస్తోందన్నారు. సచివాలయాల ద్వారా 80% పైగా సమస్యలు పరిష్కరించబడుతున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి.. జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధ, శుక్రవారం నాడు ఒక్కొక్క మండల కేంద్రంలో "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, మండల అధికారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ప్రజలకు అవసరమైన అన్ని సేవలు సులభంగా అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. మండల స్థాయిలో వచ్చిన స్థానిక సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపే అవకాశం ఉందని, పరిష్కారం కాని సమస్యలు ఉంటే మండలస్థాయి స్పందన కార్యక్రమంలో తెలియజేయవచ్చును న్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మదనపల్లి ఆర్డిఓ మురళి అర్జీలు స్వీకరించి పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేసి సత్వరం పరిష్కరించాలని కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మదనపల్లి ఆర్డిఓ మురళి, కలికిరి మండలం ఎంపీడీవో గంగయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగుతో.. మెరుగైన ఉపాధి

**- జిల్లాలో 23 మంది రైతులకు చెందిన 22.70 ఎకరాల్లో మునగ సాగు**

**- ఉపాధి హామీతో లాభాలు గడిస్తున్న మహిళా రైతు**

**- మజాబ్ కార్డు ద్వారా 100 రోజుల పనిదినాలు : జిల్లా కలెక్టర్**



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** కష్టాల కడలిలో కొట్టు మిట్టాడుతున్న మహిళా రైతులు.. ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ అండతో.. వివిధ రకాల ఉద్యాన పంటలను సాగు చేస్తూ.. పండ్ల తోటల పెంపకంపై మక్కువ చూపుతున్నారు. ఆత్మస్థైర్యంతో అడుగిడుతున్న సన్న చిన్నకారు రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం సత్ఫలితాలను ఇస్తోంది. పండ్లతోటల పెంపకం ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడంతోపాటు మరికొందరికి ఉపాధి అవకాశాలను కుడా కల్పిస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశం ప్రకారం జాబ్ కార్డు కలిగిన గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పని కల్పనతో పాటు... వ్యక్తిగత ఉమ్మడి ఆస్తుల ఏర్పాటులో భాగంగా చేపట్టిన పనులు కేటగిరి "బి"కి సంబంధించి వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధి చేసేందకు గాను ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకుఅనుసంధానం చేయ డమైనది. ఈ పనుల్లో భాగంగా 5 ఎకరాల లోపు భూమి కల్గిన రైతులకు మరియు దుర్బలమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతు కుటుంబాలకు మిగతా 2లో

### నేడు రేపు ఓటరు జాబితా పరిశీలనకు

## ప్రతి పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక శిబిరం

**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఈనెల 4, 5 తేదీలలో ఓటరు జాబితా పరిశీలనకు ప్రతి పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశాల మేరకు ఈ నెల 4 మరియు 5 రెండు రోజులపాటు ప్రతి పోలింగ్ స్టేషన్లో ఓటర్ జాబితాతో బిఎల్ఓ లు ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు కూడా తమ పార్టీల తరఫున బిఎల్‌ఏలను ప్రతి పోలీస్ స్టేషన్లో ఉంచాలని కోరారు. తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ జాబితా రూపకల్పనకు ఈ ప్రత్యేక శిబిరాలు ఎంతోగానో దోహదపడతాయని ఈ విషయాన్ని ప్రజలకు వివరించాల్సిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సందేహాలకు జాయింట్ కలెక్టరు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గాల ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారులు, వైసిపి, టిడిపి, జనసేన, సీపీఐ, బీఎస్పీ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ నందు గదులు ప్రారంభించిన ఎంపీ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్ యార్డ్ నందు నూతనంగా ఉపసర్పంచ్ తోట శివ సాయి ఆధ్వర్యంలో నిర్మించిన ఆరు ఆదరణపు గదులను శుక్రవారం రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంతోకాలంగా పాడుబడిన కూరగాయల మార్కెట్ ను ఉప సర్పంచ్ తోట శివసాయి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే నూతన గదులకు నిధులు కేటాయించి ఎట్టకేలకు శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. ముఖ్యంగా ఉపసర్పంచ్ తోట శివసాయి అభివృద్ధికి పాటుపడుతున్నారని, ఎంపీ, ఎమ్మెల్యే ,రామిరెడ్డి ధ్వజారెడ్డి లు అభినందించారు. అదే కోవలో పూర్తిస్థాయిలో అభివృద్ధికి అందరూ దోహదపడాలని పిలుపునిచ్చారు.

## 15వ రోజుకు చేరిన ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం 15వ రోజుకు చేరుకుంది.జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆయన ముందుకు తీసుకెళ్తున్నారు.15వ రోజయిన గురువారం రాత్రి కొత్తవారిపల్లెలో ఈ కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా స్థానిక ప్రజలు మరియు జనసేన నాయకులు సాదరంగా ఆహ్వానించి,బాణాసంచా పేల్చి శ్రీరామ రామాంజనేయులకు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కరువై అభివృద్ధి కుంటుపడిందన్నారు.గ్రామాలు అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే జనసేన-టిడిపి కూటమి అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లె జనసేన నాయకులు మదనపల్లి జనసేన నాయకులు దారం హరిప్రసాద్,దారం అనిత,ధరణి,తొక్కోల శివ ప్రసాద్,మల్లికార్జున,మదనపల్లి జనసేన సీనియర్ నాయకురాలు మల్లిక,కొత్తపల్లి పంచాయతీ జనసేన నాయకులు ముఖేష్,గంగాధర,వెంకటేష్,నందు,సిద్దు,మహేష్ బాబు,అశోక్,గణేష్,కిట్టు విశ్వనాథ్,రవి,భాను, సోము మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎడ్యుకేషన్ అసెస్మెంట్ సర్వే



**కె.వి పల్లి మేజర్ న్యూస్:** కే.వి.పల్లి,మండలం లోని ఎంపిక కాబడిన 24 స్కూల్స్ లో పరీక్షను శుక్రవారం నిర్వహించడం జరిగింది.దేశ వ్యాప్తంగా విద్యార్థులలో సామర్థ్యాల అంచనా కోసం నిర్వహించిన ఈ సర్వేను 3,6,9 తరగతులకు నిర్వహించడం జరిగింది.మండలం లో మండల విద్యా శాఖాధికారులు పి.రెడ్డి బాషా డి.సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో 3,6,9 తరగతులలో 565 మంది విద్యార్థులకు ఎంపిక చేయబడ్డ ఫీల్డ్ ఇన్విస్టిగేటర్స్ ఈ పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు.

## ప్రభుత్వ ఆశయాన్ని నీరు కారుస్తున్న ఎండియూ ఆపరేటర్లు

**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎం డి యు ఆపరేటర్ల పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశపెట్టి ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా రేషన్ బియ్యం మిస్ కాకూడదు అనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ఎం డి యువాహనాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలి ఎండియు వాహనాల ద్వారా ప్రతి ఇంటికి బియ్యం పంపిణీ ప్రభుత్వ సంకల్పం గా ఉన్నప్పటికీ చిట్వేలి మండలంలో వాటి పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి చిట్వేలి మండలంలో ఎం డి యు వాహనదారులు రేషన్ షాప్ దుకాణం దగ్గరే బియ్యం పంపిణీ చేయడం అలవాటుగా మారిపోయినది ఆజమాయేసి చేయవలసిన అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు దీనివల్ల చాలామంది లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారనేది వాస్తవమని ప్రజల చర్చించుకుంటున్నారు ఎండియు వాహనాలు పనిచేయనప్పుడు అలాంటి పథకం ఎందుకు ప్రవేశ పెట్టవలసి వచ్చిందో అని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు చిట్వేలి మండలంలో ఓ రేషన్ షాప్ దుకాణం దగ్గర 60 పదులు నిండిన వాళ్లు కూడా గంటలు తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తున్నదని



వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఎండియూ వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి



**కలికిరి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష ప్రజలను కోరారు. శుక్రవారం కలికిరి మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ గిరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి 85 మంది ప్రజల నుండి ఫిర్యాదులు కలెక్టర్ వద్దకు అందగా వారి సమస్యలు అక్కడికి అక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా 2020 సంవత్సరంలో గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు గాను ట్యాంకర్లతో నీళ్లు తోలిన వారి బిల్లులు మంజూరు కాలేదని పలు అర్జీలు కలెక్టర్ కి రాగా, మిగిలిన అర్జీలు రెవిన్యూ సమస్యలపై వచ్చినట్లు వారు తెలిపారు. ఈ సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజలందరూ తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి మంచి అవకాశం అని, ఇలాంటి కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫరహాన అహ్మద్, మురళి, మాజీ మార్కెట్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, అన్నమయ్య జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, ఎంపీడీవో గంగయ్య, తాసిల్దార్ భాగ్యలత, జిల్లాలోని అన్ని శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది రాజకీయ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కనికరం లేదు

**(మొదటి పేజీ తరువాయి)**మేము గతంలోనే జిల్లాలో నీటి నిల్వలు అధికంగా ఉన్నాయని వాటిని కాలువల ద్వారా పంపిణీ చేసి ఉంటే ఎంతో కొంత రైతాంగానికి ఉపశమనం కలిగి ఉండేదని అటువంటి పరిస్థితులను ప్రభుత్వం పెడచెవిన పెట్టినప్పటికీ కనీసం జిల్లాలో కరువు మండలాలుగా ప్రకటించి ఉంటే రైతాంగానికి క్రాప్ రుణాల విషయంలో, పనికి ఆహార పథకం మరియు ఈ క్రాపింగ్ కు సంబంధించిన విషయాలలో మినహాయింపులు ఉండేవని, రబీ సీజన్ సీజన్ ప్రారంభమైనప్పటి నుండి వర్షపాతమే నమోదు కాలేదని పంట పొలాలన్నీ బీడు భూములుగా ఉన్నప్పటికీ జిల్లాలో కరువు మండలాలు ఈ ప్రాంత ప్రతినిధులకు అధికారులకు కనిపించకపోవడం దారుణమని ఈ ప్రాంత రైతాంగం పై ముఖ్యమంత్రి కున్నటువంటి పక్షపాతం గానే రైతాంగం భావిస్తున్నారని కరువు మండలాల విషయంలో అధికారులు ప్రభుత్వం పున సమీక్షించి పంట నష్టపోయిన రైతాంగానికి పూర్తి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి ప్రసాద్ రెడ్డి, కొరియర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు రావాలి అభివృద్ధి జరగాలి అంటున్న కస్తూరి



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తిమ్మాయిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ జాబ్ షూరిటీ కార్యక్రమం తిమ్మాయిపాలెంలో ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో కస్తూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు బాగుండాలి అంటే తెలుగుదేశం పార్టీ రాబోవు సాధారణ ఎలక్షన్లలో ప్రతి ఒక్కరూ ఓటు వేయవలసిందిగా ఆయన కోరారు. పరిపాలన విధానంలో పారదర్శకత తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కుతుంది .విజన్ 2020ని ఆశయాన్ని పెట్టుకుని 20 సంవత్సరాల తర్వాత జరిగే ఫలితాలను ఊహించిన వ్యక్తి బాబు అని నేడు లక్షల మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా తెలుగువారు మంచి పొజిషన్లో ఉన్నారని అలాంటివి విజన్ ఉన్న నాయకుడు భారతదేశంలోనే లేడని ఎందరోకో ఆదర్శప్రాయుడైన బాబుని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ప్రజల పైన ఉందని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కేకే చౌదరి తిమ్మాయిపాలెం రమణ ,పురం రమణయ్య కోటయ్య చిన్నయ్య సుబ్రహ్మణ్యం రామచంద్ర కరీం భాషా బాబు పెంచలయ్య కోటయ్య నరసింహులు రాజా నవీన్ మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగుతో.. మెరుగైన ఉపాధి

**(మొదటి పేజీ తరువాయి)**మునగ తోటల పెంపకం చేపట్టి సుస్థిర ఆదాయ మార్గాల ద్వారా వారు జీవనోపాధి పొందుటకు ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుంది.

**మునగ సాగుతో.. మహిళా రైతు ముందంజ**

కమలాపురం మండలంలోని దేవరాజు పల్లె గ్రామ పంచాయతీ పరిధిలో.. జాబ్ కార్డు హోల్డర్ భూమిరెడ్డి రామసుబ్బమ్మ మునగ సాగుతో ఉపాధి పొందుతూ ముందడుగేస్తున్నారు. సాధారణ సన్న కారు వ్యవసాయ రైతు అయిన రామసుబ్బమ్మ (60) భర్త నరసింహా రెడ్డి(64)తో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకుంటున్నారు. అతి తక్కువ పెట్టుబడితో, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ, ఆర్థిక సహకారంతో తనకున్న చిన్నపాటి 34 సెంట్ల పొలంలో మునగ సాగు చేసి.. మెరుగైన జీవనోపాధిని పొందుతున్నారు. కమలాపురం దేవరాజుపల్లె గ్రామ మహిళా రైతు బి.రామ సుబ్బమ్మ గారు గతంలో వ్యవసాయం క్రింద వరి, వేరుశనగ మరియు పూలతోటలు లాంటి పంటలు సాగు చేసేవారు. గతంలో మహిళా రైతు రామసుబ్బమ్మ తనకున్న కొద్దిపాటి భూమిలో వరి, వేరుశెనగ, నూగు, మినుము, పూల తోట పంటలు వేసేవారు. అయితే ఉపాధి హామీ ద్వారా అందిన అవకాశాలతో.. తన 34నసెంట్ల భూమిలో మునగ సాగు చేయడం మొదలెట్టారు. పొలాల్లో కూడా సాగు చేయడంతో.. ఆ చుట్టుపక్కల గ్రామాల రైతుల్లో ఆసక్తి నెలకొంది. తనకున్న చిన్నపాటి బావినీటి వనరును సద్వినియోగం చేసుకుంటూ.. సాగునీరు కొరత లేకుండా ఉపయోగించుకుంటున్నారు.

ప్రస్తుతం కాపు దశలో ఉన్న పంట.. మరో 6 నెలల పాటు కాపును అందించనుంది. అన్ని ఖర్చులు పోను రోజుకు రూ.150ల వరకు ఆదాయం వస్తోందని మహిళా రైతు రామ సుబ్బమ్మ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబంతో పాటు.. మరో నలుగురికి కుడా ఉపాధి అవకాశం కల్పిస్తున్నందుకు సంతృప్తిగా ఉందన్నారు.

**జాబ్ కార్డు ద్వారా 100 రోజుల పనిదినాలు**



"వ్యవసాయ పంటలు కలిసిరాక.. కష్టాల సాగులో కొట్టుమిట్టాడుతున్న రైతన్నలకు ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం.. కరువు రైతుకు లాభదాయకమైన ఫలసాయాన్ని అందిస్తోంది. దీంతో.. రైతులు వ్యవసాయ పొలాల్లో.. ఉద్యాన పంటలు సాగు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. జిల్లాలో వ్యవసాయ పంటలకు అనుకూలంగా లేని రైతులు.. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయబడిన ఉద్యాన పంటలను సాగు చేసుకుని.. తక్కువ ఖర్చులతో అధిక లాభాలు పొందవచ్చు.

**- వి.విజయ్ రామరాజు, జిల్లా కలెక్టర్, వైఎస్ఆర్ జిల్లా.**

**ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి : డ్వామా పిడి**



ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం ప్రకారం పని కోరిన వారికి పని కల్పించడం జరుగుతోంది. జిల్లాలో ఈ పథకం ద్వారా జిల్లాలో 22.70 ఎకరాల్లో మునగ పంట సాగులోకి తెచ్చాము. కమలాపురం మండలంలో జాబ్ కార్డుదారు రామసుబ్బమ్మ ఈ పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుంటోంది. ఆమెకు ఇప్పటి వరకు 30 పనిదినాలు కల్పించి రూ. 7,426/- లు వేతనాలు చెల్లించడం జరిగింది. అంతేకాక లబ్ధిదారులు ఇంటి సమీపంలోనే ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో 152 మునగ మొక్కలను పెంచి.. ప్రస్తుతం వారు దిగుబడిని కూడా అందుకుంటూ.. ప్రతి రోజు తోటలో పనులు చేసుకొని జీవనోపాధిని పొందుతున్నారు. ఆసక్తి, అవకాశం ఉన్న సన్న చిన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**-పి.యదుభూషన్ రెడ్డి, పథక సంచాలకులు, వైఎస్ఆర్ జిల్లా**

## గుండ్లూరు అగస్త్రీశ్వరా ఆలయంలో చోరీ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం గుండ్లూరు చెయ్యేరు నది ఒడ్డున ఉన్నటువంటి పురాతనమైన అగస్త్రేశ్వర ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. చోరీని అడ్డుకోబోయిన వెంకటేశ్వర్లు (70) అనే వృద్ధుని దుండగులు కత్తులు,తుపాకులతో బెదిరించి రాయితో దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు దుండగులు చేతిలో గాయపడిన వెంకటేశ్వర్లు అనే వృద్ధుడు ఆలయ కమిటీ దృష్టికి తీసుకురావడంతో వారు మన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు బైక్ లపై వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారని వారు మొదటగా సీసీ కెమెరాలు వైర్లు ధ్వంసం చేసి ఆలయంలోకి ప్రవేశించి ఆలయంలో చిన్న అమ్మవారి విగ్రహం, నగలు చిన్న హుండీ శఠగోపం చోరీకి పాల్పడ్డారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. దుండగులు తెలుగు ఉర్దూ రెండు భాషలు మాట్లాడుతున్నారని పోలీసులకు తెలిపారు.రాజంపేట రూరల్ పోలీస్ లు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన



**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందులలో జరుగుతున్న మోడల్ టౌన్ లో బాగంగా పట్టణములో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి లు పరిశీలించారు. ముఖ్యంగా యర్రగుడిపల్లి, బాకరాపురం మరియు మెయిన్ రోడ్డు నందు జరుగుతున్న పనులు, సెంట్రల్ బోలేవార్డ్ పనులను సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పాత కూరగాయల మార్కెట్ నందు జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను రేపు నెల లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాపనపల్లిలో వైద్య సిబ్బంది



**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలంలోని శాఖరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బాపణపల్లి గ్రామంలో మాధవరం పిహెచ్సీ వైద్య సిబ్బంది నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వేను నిర్వహిస్తున్నట్లు మాధవరం పి.హెచ్.సి వైద్యాధికారి శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ శాఖరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని బాపణపల్లి గ్రామాన్ని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-6 కింద ఎంపికయ్యిందన్నారు. అందువల్ల ముందుగా బాపనపల్లి, మొహిద్దీన్ సాహెబ్ పల్లి గ్రామాల్లో మాధవరం పిహెచ్సి వైద్య బృందం రెండు బృందాలు గా విడిపోయి అన్నీ కార్యక్రమాలపై సర్వేచేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. పి.హెచ్.ఓ. నాగవల్లి, ఎంపిహెచ్ఎస్ జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెను పారిశుద్ధ్య రహిత పట్టణంగా తీర్చుదాం



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రాన్ని పారిశుద్ధ్య రహిత పట్టణంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. శుక్రవారం ఆయన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అశోక్, కార్యదర్శి నరసింహులు తో సమీక్ష జరిపి మురికినీటి కాలువల నిర్మాణాల వివరాలనడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. తంబళ్లపల్లెలోని మసీదు వీధి, విశ్వనాథ వీధి, సాలి వీధి, సిద్ధారెడ్డి గారి పల్లి క్రాస్, పెద్దమండెం రోడ్డు తో పాటు పలు కాలువల నిర్మాణం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ నీలూ ఫర్ సూచనలతో పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఎఈ అశోక్ తెలిపారు. అదేవిధంగా తంబళ్లపల్లె కేంద్రంలో ఎక్కడైనా మురికి నీటి కాలువలు అవసరముంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్యలపై దృష్టి సారించామని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఓటర్లు స్పెషల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల లోని ఓటర్లు తమ సమస్యల పరిష్కారానికి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ శనివారం మరియు ఆదివారాలలో బిఎల్వోలు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లలో క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. నూతన ఓటర్లు నమోదు చేసుకోవడానికి మరియు ఓటర్ లిస్టులో తప్పొప్పులు ఉంటే సరిదిద్దుకొనే అవకాశం ఉందన్నారు. ఈ క్యాంపెయిన్ కార్యక్రమానికి బిఎల్వోలు కచ్చితంగా హాజరై ఓటర్ల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. ఆయన వెంట కంప్యూటర్ ఆపరేటర్లు కిషోర్, దినకర్ లు ఉన్నారు.

## నూతన ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం పెద్దపీట : ఎంఎల్ఏ గడికోట



**రామాపురం, మేజర్ న్యూస్:** నూతన ఆలయాల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రామాపురంలో రామాలయం, శివాలయం నిర్మాణాల భూమి పూజలలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రూ 40 లక్షలుతో రామాపురం లో రామాలయం. నిర్మాణ పనులకు మంజూరు కావడం జరిగిందన్నారు.ఇదే ప్రాంగణంలోనే శివాలయం నిర్మాణానికి గ్రామస్తులు, దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. శివాలయం నిర్మాణానికి టిటిడి నుంచి నిధుల మంజూరు చేయిస్తామన్నారు. జగన్ పాలనలో ఆలయాలకు మహర్దశ కల్గిందన్నారు. రాయచోటి నియోజక వర్గంలో జరుగుచున్న ఆలయ నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవవాలని దేవాదాయ శాఖాధికారులుకు ఎంఎల్ఏ సూచించారు. సంబేపల్లె మండలంలోని గుహేశ్వరి పశుపతి నాధ ఆలయం, దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం, దేవపట్లమ్మ తల్లి ఆలయం, శెట్టిపల్లె గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, చిన్నమండెం మండలంలోని మల్లూరమ్మ, మండెం లక్ష్మీ నరసింహ స్వామి తదితర ఆలయాల నిర్మాణాల స్థితి గతులుపై ఆయన ఆరా తీశారు. రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధితో పాటు ఆలయ ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేయడం జరుగుతోందన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా సుమారు 54 నూతన ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని గ్రామస్తులు, భక్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జనార్ధన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, వైస్ ఎంపిపి లు రవిశంకర్ రెడ్డి, బాబు, సర్పంచ్ నాగభూషన్ రెడ్డి,సూరం వెంకట సుబ్బారెడ్డి. సత్యా యాదవ్,సర్పంచులు వెంకట రెడ్డి,ఆయూబ్, మునీర్, ముంగర సుబ్బయ్య, ఎంపిటిసి రేఖం నారాయణ పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ : బి.టెక్ రవి

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:**బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బి.టెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పాల్గొన్న, పులివెందులఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దురు వెంకట్రామిరెడ్డి, పులివెందుల టౌన్ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, కడపజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గడ్డం అమర్,మేనార్టీ సెల్ భాష ,రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి రవితేజ రెడ్డి, కడపజిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





## పీహెచ్సీ గొళ్ళెం వేశారు-తాళం మరిచారు

### -సాయంత్రం5 గంటలకే ఆసుపత్రి ఖాళీ




**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె లోని 24 గంటలు పనిచేయాల్సిన పీహెచ్సీ శుక్రవారం ఐదు గంటలకు మూతపడింది. అప్పటికే ఆసుపత్రిలో పనిచేసే మొత్తం సిబ్బంది టపా కట్టేశారు. అయితే ఈ ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది మొక్కుబడిగా వైద్య సేవలు అందిస్తూ స్థానిక ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. సాయంత్రం ఐదు దాటితే వైద్య సిబ్బంది డ్యూటీ మాట దేవుడెరుగు మదనపల్లి బస్సు కోసం వేచి చూడడం పరిపాటిగా మారింది. ఈ విషయమై స్థానిక ప్రజలు సర్పంచ్ విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా అదే సమయంలో ఆసుపత్రికి వెళ్లి చూడగా ఆసుపత్రి మూత పడి ఉంది. అదే సమయంలో అదే గ్రామంలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి తలుపు తెరిచి పరువు కాపాడే ప్రయత్నం చేసింది. ఇది కోసువారిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పోలీసులపై దాడి చేసిన కేసులో నిందితులు అరెస్ట్

### -సుమో, కేబుల్ వైరు , నగదు స్వాధీనం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు వద్ద పోలీసుల పై దాడి చేసిన కేసు లో ముద్దాయిల అరెస్ట్ చేయడం జరిగిందని డిఎస్ వినోద్ కుమార్. శుక్రవారం ఆయన అర్బన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా సుశీల రెడ్డి కాలనీకి చెందిన పాకె రాజేష్, అనంతపురం టౌనుకు చెందిన సాకె రమణలు అరెస్టు చేయడం జరిగిందని, కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ బౌశల్ ఆదేశాలమేరకు పులివెందుల వినోద్ కుమార్ నేతృత్వంలో పులివెందుల రూరల్ సిఐ. బాల మద్దిలేటి ఆధ్వర్యంలో సింహాద్రిపురం ఎస్సై షేక్‌రోషన్‌వారి సిబ్బంది. సింహాద్రిపురం మండలము, సింహాద్రిపురం గ్రామం నుంచి వెలిదండ్ల గ్రామంకు రోడ్డులో బిదినంచెర్ల గ్రామం దాటిన తర్వాత చెరువు కట్ట వీరిని శుక్రవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని, గతనెల 6న రాత్రి 10 గంటలకు, ఏడవ గంటల సమయంలో విధి నిర్వహణలో భాగంగా రాత్రి గస్తీలో ఉన్న పోలీసులకు పులివెందుల టౌన్ లోని ఆటోనగర్ వెనుక నెంబర్‌ప్లేట్‌లేని ఒకబ్లాక్ స్కార్పియో వాహనము కనిపించడంతో దానిని తనిఖీ చేసే ప్రయత్నించగా వాహనంలో ఉన్న దుండగులు వారి బ్లాక్ స్కార్పియోను ఆపకుండా వెళ్లడంతో, వెంటనే రక్షణ్ వాహనము వారు పులివెందుల కమాండ్ కంట్రోల్‌కి తెలపడంతోఆ సమాచారంపై పులివెందుల కమాండ్ కంట్రోల్ వారు రాత్రిగస్తీలోఉన్న లింగాల ఎస్సై, సిబ్బందిని అలెర్ట్ చేయగా బ్లాక్ స్కార్పియో వాహనమును పులివెందుల రింగ్ రోడ్డుమార్గంలో ఆపి ప్రయత్నంచేయించారని కానీవారు పార్నపల్లి వైపు వస్తున్నారని సమాచారం పై లింగాల పోలీస్ సిబ్బందిని అలర్ట్ జరిగిందని కానీ బ్లాక్‌స్కార్పియోలోని దుండగులు పెద్ద రంగాపురం గ్రామము, ఎర్రమరెడ్డి పల్లి గ్రామము మీదుగా అంకాలమ్మ గూడూరు గ్రామము వైపు వస్తున్నారనే సమాచారం పై లింగాల ఎస్సై తన సిబ్బంది అంకాలమ్మ గూడూరు లోని కామసముద్రం గ్రామము వైపు వెళ్ళుదారిలో ఉన్న జడ్పీహెచ్ స్కూల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా సదరు బ్లాక్ స్కార్పియోలోని ఏపీ 21 హెచ్ 5795 నెంబర్ గల వాహనంలో వస్తున్న దుండగులు పోలీసు వాహనంను గుద్ది పోలీస్‌లను చంపాలనే ఉద్దేశంతో గట్టిగా కేకలువేస్తూ, వాళ్ళ వద్ద ఉన్న రాళ్లతో పోలీస్‌లపై దాడిచేసి అక్కడి నుండి స్కార్పియోలో పారి పోవడం జరిగిందని. లింగాల ఎస్ఐ రవికుమార్ ఫిర్యాదు పై సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని. ఈ కేసుకు సంబంధించి గతనెల 14న అరెస్టు చేయడం జరిగిందని.ముసలయ్య ,సాకే సరి,సాకే మహేష్ అరెస్టు చేయడం జరిగిందని. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం సింహాద్రిపురం, పులివెందుల టౌన్, తొండూరు మండలాలలో పందులు మరియు పొలాలలోని మోటార్ కేబుల్ వైర్లను దొంగతనం చేస్తూ అడ్డొచ్చిన వారిపై దాడి చేస్తూ ఈ నేరాలు చేస్తున్నట్లు ఒప్పుకోవడం జరిగిందని. లింగాల మండలం కర్ణపాపయ్య పల్లిలో దొంగలించిన ఉన్న కేబుల్ వైర్‌ను, తొండూరులో పందులను దొంగలించిన కేసులోలో ఉపయోగించిన ఒక సిల్వర్ కలర్ సుమో ఏపీ 02 ఏవై 7451 వాహనంను వారి నుండి స్వాధీనం చేసుకోవడమైనది. వీరితోపాటు ఇంకా కొంతమందిపై నేరాలలో పాల్గొన్నట్లు ఇంకొంతమంది పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## రాష్ట్ర సర్పంచుల సంఘం సమావేశం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** శుక్రవారం రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జాతీయ అధ్యక్షులు వైబివి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన విజయవాడ పట్టణం బాలభవోత్సవ భవన్ నందు జరిగిన సమావేశంలో పోరుమామిళ్ల పంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి యనమల సుధాకర్ పాల్గొనడం జరిగింది రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షతన ఉద్యమ కార్యాచరణ చేపట్టుట నిమిత్తమై చర్చించడం జరిగిందని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున చేపట్టవలసిన ఉద్యమం ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర సర్పంచుల సంఘం తీర్మానం చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ ముత్యాలరావు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి మరియు రాష్ట్ర సర్పంచులు జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగిందన్నారు.

## నగదు ప్రోత్సాహం దరఖాస్తుకు నేడే ఆఖరి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వ జి.ఒ.ఎం.ఎస్.నెం.58, సాంఘిక సంక్షేమ శాఖ, తేది: 12-10-2023 ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని సామాజికంగా, విద్యాపరంగా మరియు ఆర్థికముగా వెనుకబడిన వర్గాల అభ్యర్థులు ఎవరైతే ద్వారా నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభర్తులకు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) మరియు మెయిన్స్ పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థులకు రూ.50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్థికముగా నగదు ప్రోత్సాహకము కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకము" అను పథకమును ప్రవేశపెట్టినది. కావున 2023 సంవత్సరములో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నగదు ప్రోత్సాహకము కల్పించుట కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుతాయి. ప్రభుత్వ జి.ఓ.ఎం.ఎస్.నెం.58, సాంఘిక సంక్షేమ శాఖ, తేది: 12-10-2023 ప్రకారము అర్హులైన అభ్యర్థులు బిబి. వెబ్సైటులో నగదు ప్రోత్సాహకముకు కొరకు 04-11-2023వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు.

## అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం చేస్తున్నారు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**తనపై నిందారోపణలు వేయడం వైసీపీ నాయకులకు సరికాదని నందం సుబ్బయ్య భార్య నందం అపరాజిత అన్నారు. శుక్రవారం టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ హత్యలు చేసే సంస్కృతి తమది కాదని, గత నెల 28న పట్టణంలో బెనర్జీ పై హత్యాయత్నంలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డికి తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. బెనర్జీ పై దాడి కేసులో ప్రవీణ్ కుమార్ రెడ్డి తాను కలిసి కుట్ర చేశామన్న ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. గత మూడు సంవత్సరాల క్రితం తన భర్త నందం సుబ్బయ్యను అధికార పక్షం నాయకులు అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. భర్తను పోగొట్టుకొని రోడ్డుపై పడ్డ తనను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి లోకేష్ స్థానిక టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ల ఆశీస్సులతో తన పిల్లలను ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో చదివించుకుంటూ హైదరాబాదులో నివాసముంటున్న తనపై హత్యాయత్నం కేసు బనాయించే ప్రయత్నం బాధాకరమన్నారు. బెనర్జీ అనే వ్యక్తి నందం సుబ్బయ్య హత్య కేసులో ముద్దాయిగా ఉన్నారని తెలిపారు. తన భర్తను హత్య చేసిన ముద్దాయిలపై మూడు సంవత్సరాలుగా న్యాయపోరాటం చేస్తున్నానన్నారు. కానీ ఇలాంటి దాడులు చేయడం తమ పద్ధతి అన్నారు. బెనర్జీ పై దాడిలో ఏ సంబంధం లేని టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ రెడ్డి మరియు తనపై అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ ప్రవీణ్ రెడ్డి కి తనకు అక్రమ సంబంధం అండగట్టే ప్రయత్నం జరగడం బాధాకరమన్నారు. ప్రవీణ్ రెడ్డి సతీమణి మోనిక రెడ్డి మాట్లాడుతూ మహిళల వ్యక్తిత్వం పై కించపరిచి మాట్లాడిన ఎవరైనా చరిత్రలో మిగలరని ఆమె తెలిపారు. భర్తను పోగొట్టుకున్న అపరాజిత ఊరు విడిచి హైదరాబాదులో నివాసం ఉందని అలాంటి ఆమెకు తన భర్త ప్రవీణ్ రెడ్డికి ఇద్దరిపై హత్యాయత్నం కేసు అక్రమంగా మన ఇంతే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. కేవలం అధికార పక్షం నాయకులు చేసే అరాచకాలు ప్రజలకు తెలిసిపోయాయని భావించి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా ప్రవీణ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్నుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఎమ్మెల్యే రాచమల్లు జైలు పాలు అవడం తధ్యమని పేర్కొన్నారు ఈ సమావేశంలో హరిత పాల్గొన్నారు.



## 5న ఓం అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు



**-వేడుకలకు సిద్ధమైన ధరణి తిమ్మాయిపల్లి**
**-రాష్ట్రస్థాయిలో వృషభరాజముల బండలాగు పోటీలు ప్రత్యేక ఆకర్షణ**

**మైదుకూరు మేజర్ న్యూస్:** నవంబర్ 5వ తేదీ ఓం అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా అవధూత కొండయ్య స్వామి 42వ జన్మదిన వేడుకలు వేడుకలకు సిద్ధమైన ధరణి తిమ్మాయిపల్లి నిత్య అన్నదానం, జబర్దస్త్, ఆర్కెస్ట్రా ,చెక్కభజన, కోలాటం, గయోపాఖ్యానం సత్య హరిచంద్ర నాటకం రాష్ట్రస్థాయిలో వృషభరాజముల బండలాగు పోటీలు ప్రత్యేక ఆకర్షణ గుండెత్తు పందెం, పరుగు పందెం కలదు. మైదుకూరు మున్సిపాలిటీ ధరణి తిమ్మాయపల్లె గ్రామం ఒకటో వార్డు, పూసయ్య గారి ఆశ్రమము,లో అవధూత కొండయ్య స్వామి 42 వజన్మదిన వేడుకలు ఘనంగా జరపడానికి సర్వసిద్ధం చేశారు.ఈనెల నవంబర్ 5వ తేదీ ఓం దిగంబర అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.42 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న కొండయ్య స్వామి జన్మదిన వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివస్తుండడంతో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు కొండయ్య స్వామి పుట్టుకతోనే అవధూతగా మారడంతో ఆయనకు ఉన్న మహిమతో ధరణి తిమ్మాయపల్లెలో అవధూతగా మారి ఎంతోమందికి మహిమాన్వితుడిగా విరాజుల్లుతున్నారు. ఇలా ఆయన జన్మ వేడుకలకు నిర్వహికులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడమే కాక రాష్ట్రవ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న ఆయన మహిమలు పొందుతుంటారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఇలా గత కొన్ని సంవత్సరాలుగా కొండయ్య స్వామి వేడుకలు నిర్వహించడంలో నిర్వాహకులు నిమగ్నం అవుతారు దీనికి తోడు ఎడ్ల పందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఐదవ తేదీ రాత్రి 9 గంటలకు జబర్దస్త్, ఐదవ తేదీ ఆరో తేదీ ప్రభా కార్యక్రమం ఆర్కెస్ట్రా, ఐదవ తేదీ రాత్రి 9 గంటలకు గయోపాఖ్యానం హరిచంద్ర నాటకం ఐదు ఆరవ తేదీ చెక్కభజన కోలాటాలు ఆరవ తేదీ రాత్రి 9 గంటలకు ఫ్రెండ్స్ ఈవెంట్స్ వారిచే ఆర్కెస్ట్రా కలదు 8వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు గుండెత్తు పందెం ఎనిమిదవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పరుగు పందెం ,చిన్న బండ పెద్ద బండ ఎడ్ల పందాలు ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి ఆసక్తిగా పోటీలో పాల్గొనడం జరుగుతుంది. మూడు రోజులపాటు నిత్య అన్నదానం. రాష్ట్రస్థాయిలో వృషభరాజములకు బండలాగు పోటీలు కలవు. పందెంలో గెలుపొందిన వారికి ఆరవ తేదీ సోమవారం బండలాగు పోటీలు మొదటి బహుమతి మూడు లక్షలు రెండవ బహుమతి రెండు లక్షలు దాతగా బాల కోటిరెడ్డి పోటిరెడ్డిపాలెం గ్రామం కొండేపి లక్షల్లో బహుమతులు కలవు. కాలక్షేపం కొరకు సంగీత కచేరీలు ఏర్పాటు చేస్తారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సిద్ధం చేస్తున్నట్లు స్వామి వారు ముఖ్య శిష్యులు తెలుపడం జరిగింది.






## చంద్రబాబుపై నమోదైన కేసులకు సీఎంకు, పార్టీకి సంబంధం లేదు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** చంద్రబాబు పై నమోదైన కేసులకు, సీఎం జగన్, వైసీపీ కి సంబంధం లేదని 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్ పర్సన్ ఛాంబర్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబుపై నమోదైన కేసులకు, సీఎంకు, తమపార్టీకి సంబంధంలేదని, చట్టప్రకారమే ఆకేసులు నమోదయ్యాయని వివరించారు. చంద్రబాబు బెయిల్ విషయంలో ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలు హేళనగా వున్నాయని పేర్కొన్న మాజీఎమ్మెల్యే వరదరాజు లరెడ్డి జగన్ బెయిల్ విషయంలో అవహేళన చేయడం తగునా అన్నారు. జైలు నుంచి బెయిల్ పై వచ్చిన చంద్రబాబు కోర్టుఆదేశాలు బేఖాతరుచేస్తూ జైలుబయటనే విలేఖరులతో మాట్లాడారని, ర్యాలీ నిర్వహించారని, దీనిని కంటెంట్ ఆఫ్ కోర్టు క్రింద పరిగణించి కోర్టు చర్యలు తీసుకుంటుందని, ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. ప్రొద్దుటూరు టిడిపి నుండి 5 మంది ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ పడుతున్నా వారు ఎవరూ స్థానిక సమస్యలపై పోరాటం చేయడం లేదని, తమ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షాలు పోరాడటానికి అవకాశమే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహ్మద్ గౌస్, వైసీపీ నాయకులు నూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

**-రాయచోటి టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**ప్రజా సమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని టిడిపి ప్రభుత్వంలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు లభ్యం ఉండేదని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని మిట్టవానపల్లె వార్డు నెంబర్ 14 లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఎటువైపు చూసినా సమస్యలే కనపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని పేద మధ్యతరగతి కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇవన్నీ ఈ ప్రభుత్వానికి కనబడటం లేదని ఎంతసేపు చంద్రబాబునాయుడు పైన అక్రమ కేసులు బనాయించడానికి పూర్తి సమయం కేటాయిస్తున్నారని అంతకుమించి అభివృద్ధి గురించి ఏ ఒక్క క్షణం ఆలోచించడం లేదని ఆయన మండిపడ్డారు ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వం రాబోయే ఎలక్షన్స్ లో అడ్రస్ లేకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబునాయుడు నాయకత్వం లో అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు అంతేకాక ప్రజలు ప్రతి విషయాన్ని స్పష్టంగా గమనిస్తున్నారని వచ్చే ఎలక్షన్స్ లో వైఎస్సార్ సీపీకి కచ్చితంగా బుద్ధి చెప్తారని తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని భీమా వ్యక్తం చేశారు చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడని ఆయన పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన పార్టీ శ్రేణులు భయపడే ప్రసక్తి లేదని ఆయన ఏరోజు ఏ తప్పు చేయరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, మనోజ్ కుమార్ రెడ్డి రెహమాన్ పల్లపు వాసు సర్పంచ్ పెమ్మాడపల్లి , మాజీ సర్పంచ్ బసయ్య అట్టావుల్లా, జైపాల్ రెడ్డి ఇట్లు ప్రసాద్ చలపతి మహబూబ్ బాషా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి , హాజీ రెహమాన్ శివారెడ్డి మన్సూర్ జావీద్ గంగాధర్ కిరణ్ ఇలియాజ్ ఇస్మాయిల్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి జగన్

## – మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్యమే మహా భాగ్యం అనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తోందని మదనపల్లి శాసనసభ్యులు నవాజ్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం 13వవార్డు పరిధిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు జగనన్న సురక్ష కార్యక్రమం వార్డు కౌన్సిలర్ ఎస్.ఫర్జనా ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి బాగో గులను తెలుసుకొని ఆరోగ్యానికి ప్రాధా న్యతనిస్తూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగు తోందని వెల్లడించారు.ఇందులో భాగ ంగా ప్రజా ప్రతి నిధులు,అధికారులు,వైద్య సిబ్బ ంది, సచివాలయం సిబ్బంది గత నెలరోజు లుగా పెద్ద ఎత్తున ప్రజల వద్దకు వెళ్లి అవగాహన పెంచి విజయవంతం చేయడం జరుగుతోంద న్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేశారని గుర్తుచేశారు.సంక్షేమ పథకాలను అమలుచేయటంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగా నిగా ఉందన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నవాటిపరిష్కారానికిప్రజలవెంటేతాము ఉంటా మని చెప్పారు.రానున్న నాలుగు నెలలు ఎంతో కీలకమైనవని,అందరూ సమన్వ యంతో కలిసి పనిచేస్తూ తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గత ప్రభుత్వానికి,ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను ప్రజలు గుర్తించి ప్రజలకు మేలు చేసిన పార్టీకి అండగా నిలిచిఆశీర్వదించాలనికోరారు. అనంతరం రోగు లకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేశారు మున్సిపల్ వైస్ చైర్మన్‌జింక వెంకటా చలపతి, 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబా నా,కౌన్సిలర్లు పాల్ చంద్ర శేఖర్,వెంకట శివారెడ్డి, శ్రీనివాసులు, ఈశ్వర్ నాయక్,నాయకులు రఫీక్ అహ్మద్,వెలుగు చంద్ర,ఇర్ఫాన్‌ఖాన్,మునిసిపల్‌కమీషనర్ ప్రమీల, డిఈశిరీషావైద్యులు,సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు.

# విజయవాడ చేరుకున్న అమృత కలశ యాత్ర నిర్వాహకులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** ఢిల్లీ వెళ్లిన అమృత కలశ యాత్ర నిర్వాహకులు శుక్రవారం మధ్యా హ్నానికి విజయవాడ చేరుకున్నారు. గత నెల 27వ తేదీన వైయస్సార్ జిల్లా నుంచి ఢిల్లీ వెళ్లారు. వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టి కలశా లతో కడప నెహ్రూ యువ కేంద్రం, పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లారు. వైయస్సార్ జిల్లా నోడల్ అధికారి మొమ్మెల రాజు సమక్షంలో ఢిల్లీలో మూడు రోజుల పాటు అమృత కలశ యాత్ర సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో అమృత కలశ యాత్ర దిగ్విజయముగా ముగిసిం దని రాజు వెల్లడించారు. రాజు మాట్లాడుతూ గురువారం రాత్రి ఢిల్లీలో బయలుదేరి శుక్రవారం మధ్యా హ్నానికి విజయవాడ చేరుకున్నామని. శనివారం ఉదయానికి స్వగ్రామాలకు చేరుకుంటామని రాజు తెలిపారు. దేశ స్ఫూర్తి నింపిన ఈ కలశ యాత్ర నిర్వహణకుచక్కటిఅవకాశం కల్పించిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి,సహకరించిన పర్యా టకశాఖఅధికారులకు,అదేవిధంగా సంపూర్ణ సహ యసహకారాలు అందించిన అధికారులు, విద్యా ర్థులు, అధ్యాపకులు, పాత్రికేయులు ప్రతి ఒక్కరికి తాము రుణపడి ఉంటామని రాజు పేర్కొన్నారు.



# మదనపల్లి తాలూకా సిఐగా వెంకటేశ్వర్లు



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లె తాలుక సీఐగా జి.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరి ంచారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీఐ సత్యనారాయణ వీఆర్‌కు వెళ్లారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉత్తర్వులతో కడపలో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు మదనపల్లె తాలుక సీఐగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ.. తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో అసా ంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణకు కృషిచేస్తా నన్నారు. ప్రజలు తమ సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని చెప్పారు.

# అన్నివర్గాలకు మేలు చేసేలా టిడిపి మినీ మేనిఫెస్టో

## – టిడిపి నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ శాసనసభ్యులు, మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళ్లడం జరిగింది.శుక్రవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మిని మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ తొలి విడత టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నా మన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకాలను,ధరల పెరుగుదలను, కరెంట్ చార్జీలు,బస్సు చార్జీలు,నిత్యావసర వస్తు వుల ధరలు పెరుగుదలను వివరిస్తూ ప్రజలను చైతన్య వంతులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మదనపల్లె నియోజకవర్గ పరిశీల కులు చలపతి నాయుడు,యువ నాయకులు దొమ్మ ల పాటి యశశ్వి రాజ్,పట్టణ అధ్యక్షులు భవాని ప్రసాద్,మండల అధ్యక్షులు శ్రీనివాసులు,క్లస్టర్ ఇంచార్జి మేకల రెడ్డిశేఖర్,యూనిట్ ఇంచార్జి రామ్మో హన్ రాజు,నాయకులు తాజ్ బాషా, నీలకంఠ,దాదాపీర్ ఖాన్, రామకృష్ణ, సుబ్బరాం ,రెడెప్ప,బండి నాగరాజ,రఘునాథ్ నాయుడు,రాట కొండ సోమశేఖర్,నిస్సార్ అహ్మద్,కత్తి లక్ష్మన్న, మాకినేనిచంద్రశేఖర్,మల్లికార్జున,కాశీ శ్రీరామ్, రెడ్డిశేఖర్,గురుమూర్తి,సుబ్రమణ్యం రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తీర బోతున్న రైల్వే కోడూరు ప్రజల చిరకాల కోరిక



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో కె బుడ్డిగుంటపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంటు సభ్యులు లోక్ సభ ప్యానల్ స్పీకర్ డైనమిక్ లీడర్ పి వి మిథున్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం మిథున్ రెడ్డి చేతులు మీదుగా నిర్వహించారు .ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ దాదాపు 26 గ్రామాల ప్రజలు కలలు నెరబోతు న్నాయని, నేను నా గ్రామానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు చేయక పోయినా ,మన ప్రభుత్వం ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ఉద్దేశంతో, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ద్వారా ఈ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కాగా ఎంపి మిథున్ రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులకు గ్రామ స్తులకు పయాణికులకు మేళ్ళు జరిగే విషయంలో ఎప్పుడూ ముం దుంటానని, ప్రజల సమస్యల విషయంలో ఎప్పుడు వెనకడుగు వేసేది లేదని ఘంటా పథంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, రైల్వే అధికారులు అక్కిరెడ్డి,ఆర్ డివో రామచంద్ర రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ బండి పిచ్చిరెడ్డి, బండి ప్రవీణ్ రెడ్డి, స్టేట్ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర, కోడూరు సర్పంచ్ శివయ్య వైస్ సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ అధ్యక్షుడు రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ అధ్యక్షుడిగా వంకదారి నరేంద్ర రావు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** బిజెపి స్థానిక పట్టణ అధ్యక్షులుగా వంకధార నరేంద్రరావును జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి నియమించారు. గతంలో వంకధార నరేంద్ర రావు పట్టణ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు అందించారు. 2014 మరియు 2021 వ సంవత్సరంలో ఐదో వార్డుకు కౌన్సిలర్ గా బిజెపి పార్టీ తరపున పోటీ చేశారు. పార్టీ పట్ల అంకిత భావంతో నిబద్దతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వంకధార నరేంద్ర రావు తెలిపారు. ఈ సందర్భంగా నాపై ఉంచి నమ్మకాన్ని పట్టణ అధ్యక్షులుగా నియమించిన వంగలశశిభూష రెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ అందుకు సహకరించిన బిజెపిమహిళమోర్చారాష్ట్రట్రెజరర్శ్రీవిజయలక్ష్మికిజిల్లాఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డికి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డికి, అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యంకి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు జబీబుల్లాకు ధన్యవాదాలు తెలిపారు. రాజుపాలెం మండల అధ్యక్షులుగా జీ నరసింహులు, ప్రొద్దుటూరు రూరల్ అధ్యక్షులుగా కొర్రపాటి కంబగిరిప్రొద్దుటూరుపట్టణ ఇన్చార్జిగా బోరెడ్డి సుధాకర్ రెడ్డిని నియమించారు

# రాఘవరాజపురంలో నూతనంగా రైతు బజార్‌కు భూమిపూజ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో రాఘవరాజుపురం నందు నూతనంగా నిర్మించబోయే రైతుబజార్ కు, రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివా సులు భూమి పూజను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులుకొల్లంగంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమారెడ్డి,ఏపీటీడీసీ డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి,స్టేట్ఎగ్జిక్యూటివ్‌మెంబర్‌హేమనవర్మ,మార్కెట్‌యార్డ్ చైర్మన్ సుబ్బరామ రాజు,రైల్వే బోర్డు మెంబర్ భరత్ కుమార్ రెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్‌సుధా కర్ రాజు,జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ,సర్పంచ్ అర్ వి రమణ, దార్ల రామనాథం,వైస్సార్సీపీనాయకులుకార్యకర్తలుగ్రామస్థులుభారీగా పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో విద్యాసాధన సామర్థ్యం

## – పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ..



**వల్లూరు మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో విద్య సాధన సామర్థ్యాన్ని గణించేందుకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే (ఎన్ఏసి) లో భాగంగా పరీక్షలు నిర్వహించినట్లు వల్లూరు మండల విద్యాశాఖ అధికారి లీలమ్మ తెలిపారు, శుక్రవారం మండలంలోని ఏపీ మోడల్, జడ్పీ ఉన్నత, కేజీబివి, ఆర్ సి ఎం యు పిఎస్, ఎంపీ పిఎస్ వేదాస్ పబ్లిక్ స్కూల్ శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ పరీక్షలు జరిగాయన్నారు.3,6,9 తరగతులు చదు వుతున్న విద్యార్థులకు ఈ విద్య సాధన సామర్థ్య పరీక్షలు జరిగాయి అన్నారు ఈ పరీక్షల్లో మండలానికి అంతటికి కలిపి 429 మంది విద్యార్థులు హాజర య్యారు అన్నారు పరీక్ష విధానం ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించా మన్నారు ఈపరీక్షల ఆధారంగా ఆయా పాఠశాలలకు రాష్ట్రం జిల్లా మండలాల వారీగా గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ పరీక్షల్లో శ్రీహరి డిగ్రీ కళాశాల విద్యార్థులనుఇన్వోజె లెటర్ గా 27 మందిని నియమించడం జరిగిందన్నారు.

# కరువు మండలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– నియోజకవర్గ లో 6 మండలాలు కరువు మండలాలుగా గుర్తించాలి –టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు నియోజక వర్గంలోని 6 మండలాలను కరువు మండలాలుగాప్రకటించి రైతులను ఆదుకోవాలని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజక వర్గంలోని రైతులతో కలిసి జమ్మలమడుగు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ ఎ.ఓ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఈసంవత్సరం (2023) ఖరీఫ్, రబీ సీజన్లకు గాను రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడక రైతులందరూ చాల ఇబ్బంది పడుతున్నారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో రాయలసీమలోని 4 ఉమ్మడి జిల్లాలను (కడప, కర్నూల్. , అనంతపూర్, చిత్తూర్ ) కరువు జిల్లాలుగా గుర్తించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు అందరూ వర్షాలు వస్తాయనే ఆశతో శనగ, కంది, మినుము, జొన్న మరియు వరి, మిరప పైర్లు వేసుకొనగా అరకొరగా మొలకెత్తి నాయి, మరికొన్ని రకాల పంటలు వేసుకోడానికి మందులు విత్తగా వర్షం పడక విత్తనం వేసుకో డానికి అవకాశం లేకుండా పోయింది.అందువల్ల నియోజక వర్గంలోని 6 మండలాలను కరువు మండలాలుగా గుర్తించి, నీరు లేక ఎండి పోయినపంటలు పరిశీలించి రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని, కనుచూపు మేరలో మైలవరం, గండికోట ప్రాజెక్ట్ ఉన్నప్పటికి సకాలములో రైతులకు నీరు అందించే ఏర్పాటు మరియు పంటల పరిశీలనకు అధికారులు గాని, నాయకులు గాని రైతుల వద్దకు పోయి వారిని పలకరించిన దాఖలాలు లేవని వాపోయారు. కావున వెంటనే నియోజకర్గములోని అన్ని రకాల పంటలను పరిశీలించి తగిన నష్టపరిహారం రైతులకుచెల్లించాలనిడిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మల్లికార్జున, తెలుగు రైతు విభాగ సభ్యులు, ఖదీర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

– పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,నాగూర్ వలి



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే, మదన పల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు షాజ హాన్ బాషా నేతృత్వంలో శుక్రవారం పట్టణంలోని మోతీనగర్ పరిధిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.అమ్మ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో షాజహాన్ బాషా పర్యవేక్షణలో, నాగూర్ వలి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండిసాయంత్రం 5 గంటల వరకు గుండె జబ్బులు, బీపి, షుగర్,థైరాయిడ్ దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న ప్రజలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.సి.సందీప్,డాక్టర్ ఇ.అంకితా రెడ్డి,డాక్టర్ ఇ.జాన్ ఇసాక్, డాక్టర్ మనోహర్ కుమార్,డాక్టర్ లావణ్యలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిం చారన్నారు. ప్రస్తుతం ప్రజలు వారికి తెలియకుం డానే అనేక జబ్బులు బారిన పడుతు న్నారని, ఇటువంటి వైద్య శిబిరాల వల్ల వ్యాధుల పట్ల వారికి అవగాహన కల్పించడం జరుగు తుంద న్నారు.భవిష్యత్తులో పట్టణ ప్రజలకు తెలుగుదేశం పార్టీ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్ట నున్నట్లుఆయనస్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జూనైద్అక్బరీ,నాదెండ్ల విద్యాసాగర్, బాలు స్వామి, గంగారపు నవీన్ చౌదరి, ఎస్.ఏ. మస్తాన్,నాగూర్ వలి, బాల మణి శేఖర్,గిరీష్ కుమార్, షంషీర్, ఇంతియాజ్, హసీనా, మల్లికా ర్జున నాయుడు, హరి,శేఖర్, వేమయ్య, వరుణ్, దాము ఆసుపత్రి సిబ్బంది విష్ణు,పురుషోత్తంలు పాల్గొన్నారు.

# ఎన్.కొట్టాల పల్లె హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలకు ఎంపిక

– విద్యార్థులకు అభివృద్ధి కమిటీ చైర్మన్ చేయూత



విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్న కమిటీ చైర్మన్

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జమ్మలమడుగు నియోజక వర్గంలోని పెద్దముడి యం మండలం ఎన్ కొట్టాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు పెద్ద ముడియం మండల విద్యా శాఖ అధికారి చింతకాయల చౌడయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ చౌడయ్య మాట్లా డుతూ గ్రామంలోని జడ్పీ హైస్కూల్ అండర్ 14 విద్యార్థులు జుబేదా, ప్రభావతి, షరీఫ్, సంపత్ కుమార్, లక్ష్మీ, నిర్మల, సుజిత, మొబీన, ప్రవీణ్ లు రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలకుఎంపికకావడంఎంతో సంతోషంగా ఉంద న్నారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో చైతన్య వంతులుగా ప్రతిభ చాటడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ మేరకు నవంబర్ 4వ తేదీగుం టూరులో టేబుల్ టెన్నిస్ క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులకు తన వంతు సహాయంగా దారి ఖర్చుల కింద రూ.5000/- నగదు కొట్టాల పల్లె జడ్పీ హైస్కూల్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎత్తపు దస్తగిరి రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మికి అందజేశారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థిని, విద్యార్థుల అభ్యున్నతికి తాను ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు నగదు అంద జేసిన పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ దస్తగిరి రెడ్డికి ఎంఈఓ చౌడయ్య హెడ్మాస్టర్ రాజ్యలక్ష్మి, పిఈటి పద్మజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సగిలేరు డ్యాం నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కడప జిల్లా బి కోడూర్ మండలం సగిలేరు డ్యాం గేట్లను ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎత్తి నీటిని విడుదల చేశారు.మొదటగా ఎమ్మెల్సీ సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు .సగిలేరు డ్యాం నుండి బద్వేల్ కాల్వకు నీటిని విడుదల చేయడం వల్ల దాదాపు 36 చెరువులకు నీరు నింపి అనంతరం బద్వేల్ చెరువుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల అభ్యున్నతి కొరకు ఎల్లవేళలా పాటుపడుతున్నారని అలాగే రైతులు ఎల్లప్పుడుసుఖసంతోషాలతోఉండాలన్నదే జగన్మో హన్ రెడ్డి ధ్యేయమన్నారు.ఈ నీటిని విడుదల చేయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. సకాలంలో వర్షాలు పడక చెరువులు ఎండిపోతున్న తరుణంలో ఈ నీటిని సాగునీరు తాగునీరు కొరకు వాడుకోవడం జరుగుతుందని రైతులు పేర్కొ న్నారు.బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, జడ్పిటిసి దావీదు, ఎంపీపీ కొండు చెన్నమ్మ, ఉపాధ్యక్షులు శేఖర్,వైయస్సార్సీపి మండలకన్వీనర్ రామకృష్ణారెడ్డి ,సింగిల్ విండో అధ్యక్షుడుప్రభాకర్ రెడ్డి, పోరు మామిళ్ల మండలం ఉపాధ్యక్షులు సీఎం భాష, అలాగే సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# పెర్సనాలిటీ స్కిల్స్ను విద్యార్థులు మెరుగుపరుచుకోవాలి



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శుక్రవారం ఆంగ్లమువిదేశీ భాషా విభాగం వారు గెస్ట్ లెక్చరర్ని ఏర్పాటు చేసింది.డిజిటల్ ప్రపంచంలో పెర్సనాలిటీ స్కిల్స్ను మెరుగుపరచడంపై ప్రత్యేక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డాక్టర్ కె.వి.రఘుపతి, విశ్రాంతి ప్రొఫెసర్,సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫంక్షనల్ స్కిల్స్,టెక్నికల్ స్కిల్స్ మరియు సెల్ఫ్ మేనేజ్మెంట్ స్కిల్ వంటివి డిజిటల్ ప్రపంచంలో ఉపయోగపడే మూడు నైపుణ్యాలని,ఈ మూడు నైపుణ్యాలను వివరిస్తూ కమ్యూ నికేషన్ స్కిల్స్,ఇంటర్ పర్సనల్ స్కిల్స్,అంతర్గత – వ్యక్తిగత స్కిల్స్,కృత్రిమ మేధస్సు, స్వీయ-క్రమశిక్షణ,స్వీ య-నియంత్రణ,సమయ నిర్వహణ, సంఘర్షణ నిర్వహణ,భావోద్వేగ సమతుల్యత మరియు లక్ష్యాన్ని నిర్దేశించడం మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిం చారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పి.అతహర్,సి.పురుషోత్తం విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఓబుల్ కొండారెడ్డి ఎంపిక



ఓబుల్ కొండారెడ్డితో ప్రిన్సిపల్ దుర్గన్న

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కానాల ఓబుల్ కొండారెడ్డి రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సి పాల్ ఎస్. దుర్గన్న తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన ప్రొద్దుటూరు జార్జ్ కారొనేషన్ క్లబ్ నందు ఎస్జిఎఫ్ టేబుల్ టెన్నిస్ ఎంపికలు నిర్వహించగా, ఆ పోటీలలో పుల్లారెడ్డిపేట శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజ్ లో మొదటి సంవత్సరం చదువుతున్న, కె. ఓబుల్ కొండారెడ్డి అనే విద్యార్థి చక్కటి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ దుర్గన్న తెలిపారు. ఎంపికైన విద్యార్థి ఓబుల్ కొండారెడ్డికి కళాశాల బాటని అధ్యాపకురాలు మాధవి ,కళాశాల బృందం అభినందనలు తెలియజేశారు.

# ఎంపీ, ఎమ్మెల్యే అంగన్వాడీ ఆశా వర్కర్లుకు, హెల్పర్లకు నియామక పత్రాలు వితరణ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** శుక్రవారం వైఎస్ఆర్సీపీ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన అంగన్వాడి ఆశా వర్కర్లుకు, హెల్పర్లకు, నియా మక పత్రాలను అందజేసి రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి,ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు వారికి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,ఉప సర్పంచ్ తోట శివ సాయి,మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, జిల్లాటూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు ,జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, సిడిపిఓ సౌభాగ్యము తదితరులు పాల్గొన్నారు.



# మడమ తిప్పని మహాదాత 'సంపత్ కుమార్'



**కడప సిటీ మేజర్ న్యూస్ :** 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ నివసించిన బంగళా స్థలాన్ని బ్రౌన్ స్మారక గ్రంథాలయ ఏర్పాటుకు విరాళమిచ్చి స్థలదాతగా చరిత్ర పుటలకెక్కిన మడమ తిప్పని మహాదాత సి.కె.సంపత్ కుమార్ అని యోగివేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ స్థల దాత 'సి.కె.సంపత్ కుమార్' 83వ జయంతి స్మారకోపన్యాసం శుక్రవారం నిర్వహించారు. తొలుత అతిథులంతా కలసి పరిశోధన కేంద్రం ప్రాంగణంలోని స్థలదాత 'సి.కె.సంపత్ కుమార్' విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పిం చారు. ఆ తర్వాత అతిథులంతా కలసి సంపత్ కుమార్ పఠన మందిరాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగివేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సంపత్ కుమార్ గ్రంథాలయ నిర్మాణానికి 20 సెంట్ల స్థలమివ్వడమే కాక, సి.పి.బ్రౌన్ మెమోరి యల్ ట్రస్టుకు అధ్యక్షులుగా సేవలందించి, సంస్థ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఆయన సేవలను సంస్మరించుకుంటూ నేడు జయంతి సందర్భంగా గ్రంథాలయంలోని పఠన మందిరానికి 'సి.కె.సంపత్ కుమార్ పఠన మందిరం'గా నామకరణం చేశామన్నారు. సి.కె. సంపత్ కుమార్ జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టామని, ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఆ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య పి.రమాదేవి, ఆచార్య జి.పార్వతి, పరిశోధక విద్యా ర్థులు, విద్యార్థులు, ఎస్.కె.ఆర్ & ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలవికాస్ పాఠశాల విద్యార్థులు, బ్రౌన్ కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, భూపతి రాయల్, సుబ్బరాయుడు, రాజారెడ్డి, కొత్తపల్లి రామాంజ నేయులు,మాచిరాజు రమణయ్య, సంపత్ కుమార్ ఆత్మీయులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలతోనే నిజమైన ఆత్మసంతృప్తి

– వ్యవస్థాపకులు బి.ఏ.రాజు స్వామి వెల్లడి





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కష్టాన్ని కూడా ఇష్టంగా చేస్తూ సంపాదించిన మొత్తంలో మానవత్వంతో మరికొందరికి సహాయం చేయాలని పరితపిస్తూ పావని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దాతృత్వాన్ని చాటుతున్నాడు బి.ఏ.రాజు స్వామి.తాను కొనసాగి స్తున్న సామాజిక సేవ కార్యక్రమాలకు డాక్టరేట్ అందుకున్న బి.ఏ.రాజు స్వామి కులవృత్తికి మాత్రం దూరం కాలేదు.ఎలాంటి పరిస్థితులలోనే కష్టాన్ని ఇష్టంగా నమ్ముకుని ముందుకు సాగితే ఎప్పటికైనా సంతృప్తికరమైన ఫలితం లభిస్తుందనే విశ్వాసమే ముందుకు నడిపిస్తుందంటారు స్వామి.చేసేది బండపనైనా భగభగ మండే ఎండలను సైతం లెక్కచేయక కుటుంబ సభ్యులతో కలసి జీవన ప్రయాణాన్ని సాగిస్తు న్నాడు. అలాగే తన కుమార్తె స్వర్గీయ పావని పేరుతో చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి పదిమందికి తనవంతు సహాయ సహకారాలను అందించా లన్న ఆశయాన్ని ఆచరణలో పెట్టాడు.వంశ పారంపర్యంగా వస్తున్న అనువంశిక వైద్య వృత్తిని కొనసాగిస్తూనే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు ప్రజల మనసును చూరగొన్నాడు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రాజు స్వామి సేవలను గుర్తించి ఇప్పటికే డాక్టరేట్ అం దుకోవడంతోపాటు అనేక అవార్డులు, బహు మతులు అందుకొన్నారు.అంతేకాకుండా రానున్న రోజుల్లో పేదలకు నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టడానికి కృతనిశ్చయంతో ఉన్నారు.



# చనిపోతున్న వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** చనిపోతున్న వ్యక్తిని నిమ్మనపల్లి 108 సిబ్బందికాపాడారు.వివరాలు.. తంబళ్లపల్లి లోని బాలంవారిపల్లికి చెందిన వెంకట రమణ(60)కి గుండె పోటు వచ్చి కుప్పకూ లిపోయాడు. వెంటనే కుటుంబికులు బాధితున్ని స్థానిక జిల్లా ఆస్పత్రికి తీసుకొస్తే డాక్టరు చూసి సీరియస్‌గా ఉంది తిరుపతి వెళ్లాలని చెప్పారు. బాధితులు నిమ్మనపల్లి 108లో గంటన్నర వ్యవదిలో రుయాకు వెళ్లడంతో రోగిని డాక్టర్లు బతికించారు. దీంతో 108పైలెట్ సూరి, ఈఎంటి జశ్వంత్ ను వైద్య సిబ్బంది, బాధితుని కుటుంబ సభ్యులు అభినందించారు

# కేంద్రంప్రభుత్వ జాతీయ రహదారి పనులను పరిశీలించిన దగ్గుపాటి పురందేశ్వరి



**రాజంపేటప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం పెద్ద కారంపల్లి వద్ద కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నూతనంగా జరుగుతున్న కడప రేణిగుంట జాతీయ హైవే పనులను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట నియోజకవర్గం పరిధిలో పీలేరు తిరుపతి రహదారి మార్గాన్ని 2000 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు అదే విధంగా కడప తిరుపతి జాతీయ హైవేని రూ 1895 కోట్లతో నిర్మిస్తున్నామని తెలిపారు. మొత్తం 39 కోట్లతో రాజంపేట పార్లమెంటు నియోజవర్గ పరిధిలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారి ప నులు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు తాను జిల్లాల పర్యటన చేసి ప్రతి పనిని సున్నంగా పరిశీలించి కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పై ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనతల సురేష్, జిల్లా ఇన్చార్జి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మూడో వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు టౌన్ నందు 3వ వార్డులో నీ సమస్యలను ప్రజలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి శుక్రవారం ఉదయం ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి ఒక్క ఇంటి దగ్గరికి వెళ్లి అక్క ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆప్యాయంగా పలకరిస్తూ, నీటి సమస్యలు మరియు డ్రైనేజి కాలువలు తీస్తున్నారా లేదా అని తెలుసుకోవడం జరిగింది.3వ వార్డులో కొందరు మహిళలు డ్రైనేజీ కాలువలు సరిగా పూడిక తీయలేదని దాని వలన దుర్వాసనఎక్కువగా వస్తుంది అని ఎమ్మెల్యే దృష్టికితీసుకునిరావడంజరిగింది. స్థాని కులద్వారావిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్మూలెసుధీర్‌రెడ్డివెంటనే మునిసిపల్ అధికారులను పిలిపించి మురుగునిటీ కాలువలను శుభ్రం చేపిం చడం జరిగి ంది. ఏ సమస్యన్న ప్రజలు నిర్భ యంగా చెప్పి వారి సమస్యలను పరిష్కరించడం కునేందుకు ప్రతి ఒక్కరూ తన దృష్టి సమస్యలను తేవాలని అన్నారు సమస్యలు వచ్చిన వెంటనే ఆయాశాఖల అధికా రులతోపిలిపించిమరమ్మతులుచేయించడం జరుగు తుందనిఅన్నారు ప్రజలు పిర్యాదు అందిన వెంటనే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలియచేసారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి దుర్మరణం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో చిన్నారి దుర్మరణం చెందిన విషాదకర సంఘటన శు క్రవారం బి. కొత్తకోట మండలంలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధి ంచి పోలీసులు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బి.కొత్తకోట కు చెందిన షేక్ చాంద్ బాషా తన భార్య ఏడాదన్నర కుమార్తె అస్మ అంజు ను బైకుల కూర్చోబెట్టుకుని ములకలచెరువులోని బంధువుల ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలోని బి కొత్తకోట మొలక చెరువు మార్గంలో బైకులోంచి చిన్నారి అదుపుతప్పి కింద పడి తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళింది. తల్లిదండ్రులు బాలికను వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అనంతరం మదనపల్లికి తీసుకువచ్చారు. అయితే ఆ చిన్నారి అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని బి కొత్తకోట పోలీసులు తెలిపారు

# ముగ్గురు జూదరులు అరెస్ట్..

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని నాయన చెరువుపల్లి సమీపంలో శుక్రవారం సాయంత్రం పేకాట ఆడుతున్నారని సమా చారం అందడంతో ఎస్సై గాయత్రి తమ సిబ్బందితో దాడి చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 41,510లు నగదు స్వాధీనం చేసుకున్నామని పేకాటఆడుతున్నమరో నలుగురు పరారీలో ఉన్నట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి నాలుగవ వార్షికోత్సవం

– వేదమంత్రాలతో పూజలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చల్లబ సాయపల్లె గ్రామంలో శ్రీ అభయాం జనేయ స్వామి నాల్గవ వార్షికోత్సవమునిర్వహించారు. శుక్రవా రం అర్చకులు శ్రీ లక్ష్మి నరసింహ మూర్తి అభయాంజ నేయ స్వామికి పూజలు చేసి హార తులు ఇచ్చారు. గ్రామంలోనిప్రతిఒక్కరూస్వామి వారికి కాయ కర్పూ రం చెల్లించారు. నాలుగో వార్షికోత్సవంసందర్భంగావచ్చిన భక్తు లందరికీ తీర్థప్రసాదాలు అందించారు.

# సమాజిక తనిఖీ కోఆర్డినేషన్ సమావేశం

**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దవటం లోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం 17వ సామాజిక తనిఖీ ఆకోర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అధికారి యోగాంజులరెడ్డి మాట్లాడుతూ ఈ సామాజిక తనిఖీలు శుక్రవారం నుంచి ప్రారంభించి వారం రోజుల పాటు అన్ని గ్రామ పంచాయతీలలో డిఆర్పీలు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. తనిఖీలు జరుగు సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అన్నీ పనులను తనిఖీ సిబ్బందికి చూపించాలని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఎంపీడీఓ జవహర్ బాబు మాట్లాడుతూ తనిఖీ సమాచారం స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలపాలని, గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారీ లక్ష్మీనారాయణ, ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్, పీవీఆర్ ఎఈ సుబ్రమణ్యం, ఉపాధి ఏపీఓలు నరసింహులు, శివశంకర్ రెడ్డి, ఈసీ శిరీష, డీఆర్పీలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచడమే ప్రధాన లక్ష్యం



**కలికిరి మేజర్ న్యూస్ :** విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచడానికి స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్ మెంట్ సర్వే పరీక్షను నిర్వహిస్తున్నామని అన్నమయ్య జిల్లా డీఈవో శ్రీరాం పురుషోత్తం తెలిపారు. శుక్రవారం ఆయన కలికిరి ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ నిర్వహించారు. ఎస్సీఈఆర్టీ ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్ మెంట్ సర్వే-2023 ప్రకారం విద్యార్థులలో ఉన్న అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు శుక్రవారం ఉదయం పాఠశాలలో పరీక్షలు నిర్వహించామని, ఈ సర్వే పరీక్షలను తెలుగు, ఇంగ్లీష్, గణితం పరిజ్ఞానంపై ఓఎంఆర్ షీట్స్ ద్వారా పాఠశాలలోని 3, 6, 9 తరగతులకు ఆంగ్లం, తెలుగు మరియు ఉర్దూ మాధ్యమాలలో 26 పాఠశాలలోని 918 మందికి పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ పరీక్షల ఫలితాలద్వారావిద్యార్థుల విద్యాసా మర్థ్యాలు, అభ్యసన అంతరాలను గుర్తించడం జరుగుతుందన్నారు. దీనివలన బోధన అభ్యసనాల్లో లోపాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కలికిరి మరియు ఎంపీపీఎస్ బొమ్మల వారి పల్లి పాఠశాలలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలోని ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యా యులతో అకడమిక్ అంశాల పై సమీక్షించి, అందరికి తగిన సూచనలు చేసారు. అలాగే విద్యార్థులకు చదువు పట్ల అంకితభావంతో చదవాలని, తద్వారా వారి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉద్భోధించిరి. ఎంఈఓ కరిముల్లా , పాఠశాలో ప్రధానోపాధ్యాయులు శారద, సరిత సిఆర్ఎం టి సురేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## మూడవరోజు మాజీ ఎమ్మెల్యే వరద ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం 3వ రోజు హౌసింగ్ బోర్డు కాలనీ నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాకుంటే రాష్ట్రం మరింత దుర్భరమవుతుందని వివరించారు. రాబోయేఎన్నికలలో చంద్రబాబును గెలిపించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చే సంక్షేమ ఫథకాలు అభివృద్ధి పనుల గూర్చి ఇంటిం టికి వెళ్లి ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల



పుల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామి రెడ్డి, కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి,రాజుపాలెంమాజీ మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, స్థానిక నాయకులు మార్తల వెంకట సుబ్బారెడ్డి, మార్తల రాఘవ రెడ్డి,సాకం నాగేశ్వర్ రెడ్డి,టీచర్ జయరామ్ రెడ్డి, రామాంజనేయులు, మురళి మోహన్ రెడ్డి, కొండారెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గౌస్,దానియేలు, పద్మనాభ రెడ్డి,పెద్ద బాలయ్య యాదవ్, నాయకులుబీసీపుల్లయ్య,రమణ, ధనియాల ఈశ్వర్ రెడ్డి,వంగలనారాయణరెడ్డి,ధనియాల రాఘ వరెడ్డి, వద్ది బాలుడు, పల్లా శంకర్ నారాయణ, గోపవరం లక్ష్మణ్, అబ్దుల్ రసూల్, ఎరన్న, వీరుడు, పల్లేటి రాముడు, మార్తల రఘునాథ్ రెడ్డి, అర్కటవేముల కృష్ణారెడ్డి, గోపిరెడ్డి భాస్కర్ రెడ్డి, బయపు రెడ్డి సూర్య నర్సింహారెడ్డి, రాజుపాలెం సంజీవ రెడ్డి, టీచర్ దస్తగిరి రెడ్డి, నంగనూరు పల్లె గురప్ప, మార్తల గురివి రెడ్డి, కాట్ రెడ్డి, రేగల పల్లె భాస్కర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి నగర్ రామచంద్రా రెడ్డి, గూడ మల్లి, వెంకట సుబ్బయ్య, చెంద్రాయుడు, గఫార్, కుమ్మర పల్లె వెంకట్రామి రెడ్డి, వీరుడు, చౌటపల్లె రమణారెడ్డి,మార్తలశ్రీనివాసుల రెడ్డి, దేవిరెడ్డి జయరామ్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, అయ్య వారి పల్లె శివరాం, రంగడు, నాగరాజు, చౌటపల్లె కన్నయ్య, శ్రీనివాసులరెడ్డి,చెన్నమరాజుపల్లె వెంకట సుబ్బ య్య, నాయకులు,కార్యకర్తలుభారీఎత్తున పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి వి.ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలంకాన్ పల్లె లక్ష్మీరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి,స్థానిక 10 వ డివిజన్ ఇంచార్జి మేకల విజయలక్ష్మి కాయా కర్పూరమిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేసి 53 రోజులు జైల్లో నిర్వహించారని పేర్కొన్నారు. జైల్లో ఉన్న సందర్భంలో కుల మతాలకతీతంగా అన్ని దేవాలయాలలో ఆయన ఆయురారోగ్యాలతో ఎటువంటి మచ్చ లేకుండా బయటికి రావాలని పూజలు చేశామన్నారు. నేడు ఆ పూజలు పరించి మా నాయకుడు బయటికి వచ్చారని, అందుకోసమే ప్రత్యేక పూజలు చేస్తున్నామని చెప్పారు. బాబు బయటికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుగా మద్యం, లిక్కర్ కేసు నమోదు చేసి ఆనందం పొందుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఎలాగైనా జైలుకు పంపి గెలవాలనే జగన్ కుట్రను తిప్పి కొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి అధిక స్థానాలు గెలుపొంది చంద్రబాబు నాయుడునుముఖ్యమంత్రిచేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటేనే రాష్ట్రానికి పరిశ్రమలు, అమరావతి అభివృద్ధి, యువతకు ఉపాధి, రైతాంగం అభివృద్ధి చెందుతున్న నే తెలిపారు. రూ 5 కే భోజనం పెట్టిన ఘనత టిడిపిదే అన్నారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి ఆమూరి బాలరాజు, నాయకులు కొండా సుబ్బయ్య, మేకల వెంకటేష్ యాదవ్, జయరామిరెడ్డి, దేరంగుల శివ, నగేష్, రాజు యాదవ్, రవిశంకర్ యాదవ్, చిన్న గురయ్యా, మామిళ్ల శివ, శ్రీరాములు నాయుడు, అడ్వకేట్ లింగాల శివశంకర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, చిప్పగిరి శీను, నాగేంద్ర నాయుడు, రమణారెడ్డి, చెన్నారెడ్డి, గుర్రప్ప, పిచ్చయ్య, మనోహర్ రెడ్డి, కృష్ణ యాదవ్,నాసర్అలీ, సాదిక్, పాపా నాయుడు, రాధాకృష్ణ, గంధం లక్ష్మణుడు, శ్రీను యాదవ్, సుబ్బరాయుడు, శేషయ్య నాయుడు, ఈశ్వరయ్య నాయుడు, నారాయణరెడ్డి,నాగిరెడ్డిఓబుల్‌రెడ్డి,శ్రీనివాసులు, మహిళలు మీనాక్షి, స్వర్ణలత, నిర్మల, ఉమాదేవి, మల్లేశ్వరి, అరుణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## యన్ఆర్ఐ టిడిపి, జనసేన కువైట్ ఆధ్వర్యంలో జైల్ గోడల నుంచి జనం గుండెల్లోకి అను కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** యన్ఆర్ఐ టిడిపి, జనసేన కువైట్ ఆధ్వర్యంలో జైల్ గోడల నుంచి జనం గుండెల్లోకి కార్యక్రమము రెండుపార్టీ లు సంయుక్తంగా జైల్ గోడల నుంచి జనం గుండె ల్లోకి అను కార్యక్రమము తెలుగుదేశం అభిమానుల సహకారంతో నిర్వహించడం జరిగింది. అక్రమ నిర్బంధం నుంచి ఆరోగ్య కారణాల రీత్యా మంజూరు అయిన మధ్యంతర బెయిల్ లో విడుదల అయిన గౌరవనీయులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని ,అలాగే వైసీపీ ప్రభుత్వం పెట్టిన ,పెడుతున్న అక్రమ కేసులు లో కడిగిన ముత్యం లా మా నాయకుడు వస్తాడని తెలుగుదేశం అభిమానులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జైల్ గోడల నుంచి జనం గుండెల్లోకి అను కార్యక్రమము శుక్రవారం నిర్వ హించారు. పెద్ద ఎత్తున తెలుగు దేశంఅభిమానులు ఈకార్యక్రమము లో పాల్గొన్నారు. యన్ ఆర్ ఐ టిడిపి,గల్ఫ్ సభ్యులు వెంకట్ కోడూరి . ప్రధాన కార్యదర్శి మల్లి మారోతు ,కోశాధికారి మోహన్ రాచూరి ,అస్మా ,హవాల్లి గవర్నరేట్ కో ఆర్డినేటర్ లు ముస్తాక్ ఖాన్, కోలపనేని రమేష్, రెడ్డయ్య చౌదరీ, జనసేన నాయకులు, గారు,హరి రాయల్, అలీ, పులివెందులు తాలుకా చక్రాయపేట మండల,వరికుంటపల్లె తిరుమలకొండ వెంకటబుజ్జి, రాజు తిరుపతి సుగుణమ్మ,మోహన్ దేరంగుల ,సిద్దయ్య,రమేష్,చినకొండప్ప,బీసీసంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్ ,సీనియర్ నాయకులు గుండయ్య నాయుడు ,మహిళా నాయకురాలు నారాయణమ్మ, అంజలి, నిర్మలమ్మ, రవి మలిసెట్టి,,శ్రీను,మహేష్ సుబ్బరాజు, కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మాకు న్యాయం చేయండి : మా తమ్ముడితో మాకు ప్రాణానికి ముప్పు

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం లోమడ గ్రామంలో 6 ఎకరాల 47 సెంట్లు భూమిని నా తమ్ముడు వీరనారాయణ భార్య విజయలక్ష్మి పేరు మీద నరేష్ కుమార్, రాఘవరెడ్డి, తేజస్వినిల పేరు మీద ఫోర్జరీ సంతకాలు చేసి భూమిని రిజిస్టర్ చేసుకున్నారని వై దామోదర్ , లోకనాథులు అన్నారు. శుక్రవారం పులివెందుల వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా తండ్రి వెంకట కొండయ్యకు ముగ్గురు కుమారులము ఉన్నామని దామోదర్ పేరుమీద 6.47భూమిని ఆధార్ కార్డులు మార్చుకొని ఆ భూమిని కాజేశారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దారు, సబ్ రిజిస్టర్ వారికి సహకరించారని ఎలాంటి ఆధారాలు లేకోకుండా రిజిస్టర్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాగా పరిష్కారాలు చేసుకుందామని సర్వే నెంబర్7/5,7/3,7/2,7/1,5/6,5/4, లో ఉన్న భూమిని 6 ఎకరాల 47 సెంట్లుభూమిని ఆధార్ కార్డులో పేరు మా ర్చుకొని మోసం చేశారని వారు వాపోయారు. అధికారుల చుట్టూ పది నెలల నుండి తిరుగుతున్నప్పటికీ మాకు న్యా యం జరగలేదని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికా రులు స్పందించి మాభూమి మునకకు పోయిన4 ఎకరాల.74 సెంట్లు భూమి అవార్డు అయిందని భూమికి వచ్చే డబ్బులు ముగ్గురికి న్యాయంగా పంచాలని మిగిలిన భూమిని సమానంగా పంచాలని వారు కోరారు. ఉన్నతాధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు. మా తమ్ముని తో మాకు ప్రాణానికి ముప్పు ఉందని మాకు ఏమి జరిగినా కూడా వారే బాధ్యు లని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ముదిగుబ్బ మండలం తప్పెట వారి పల్లె గ్రామంలో ఉన్న348/ 1356/43296/3 6. 40 సెంట్లు భూమిని ఇది సమానంగా పంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

**రామాపురం మేజర్‌న్యూస్ :** రామాపురం మండల పరిషత్ కార్యాల యంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హైదర్ వల్లి తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే హాజరు అవుతారని అన్నారు.అలాగే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసి. సర్పంచులు. ఎంపీటీసీలు. మండల శాఖ అధికారులు గ్రామస్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## రైతు భరోసా కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని బొగ్గిడివారిపల్లె, ఉప్పరపల్లి రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకు ఎం. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రెండు రైతు భరోసా కేంద్రాల్లో యూరియా ఎరువులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అనంతరం గ్రామ స్థాయిలో వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీలో బోరు బావుల కింద ఆరుతడి పంటలు అనగా వేరుశనగ, పెసర, మినుము, జొన్న, హైబ్రిడ్ జొన్న, పొద్దు తిరుగుడు, నువ్వులు, కూరగాయలు, ఆకు కూరల పంటలను సాగు చేపట్టాలన్నారు. వర్షా బావ పరిస్థితుల్లో సాగు నీరు సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. వరి సాగు ఎట్టి పరిస్థితిలోను సాగు చేయరాదన్నారు. డ్రిప్, స్ప్రింకర్లు వినియోగాన్ని పెంచాలన్నారు. బొగ్గిడి వారిపల్లిలో చామంతి తోటలను పరిశీలించి కలుపు, సస్యరక్షణ చర్యలతో పాటు పోషక లోప సవరణ చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. రైతు భరోసా మూడవ విడత అర్హత, అనర్హత రైతుల పేర్లను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించామన్నారు. ప్రతి కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రాల సహాయకులు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి అన్నీ రకాల సేవలను అందించాలని ఏడీఏ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయా సలహాల మండలి సభ్యు లు, రైతులు, రైతు భరోసా కేంద్ర సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీర అంధుల ఆశ్రమం బియ్యం మూట వితరణ

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ (శ్రీ వీరఅంధులఆశ్రమంయందు(తొండురుమండలం) మల్లెల గ్రామవా సులైన గౌరిగాల్ల ఒబులయ్య నాగ లక్ష్మిదంపతుల కుమారుడు మోక్ష యజ్ఞ సింహ పుట్టిన రోజు సందర్భంగా కేకు కటింగ్ చిన్న మూట బియ్యం పాకెట్ వితరణ అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌరిగాల్ల కుటుం సభ్యులు ఆశ్రమం నిర్వాహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు



## కార్మిక, రైతాంగ జిల్లా సదస్సు ను జయప్రదం చేయండి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల5న మదనపల్లి లో జరిగే కార్మిక, రైతాంగ జిల్లా సదస్సు ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. శు క్రవారం బి.కొత్తకోటలో బజారు హమాలీలు, సివిల్ సప్లయ్స్ హమాలీ వర్కర్స్ తో ఏఐటీయూసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమా ండ్ చేస్తూ ఈనెల 27,28 తేదీల్లో విజయ వాడలతో తలపెట్టిన మహాధర్నాను జయ ప్రదం చేయాలని కోరుతూ ఈనెల5న మదనపల్లి లో జిల్లా సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సు కు ఆహ్వానితులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయ కులు కాటమయ్య పాల్గొం టారని తెలిపారు. పోల వరం రైతులు, నిర్వాసితుల కోసం ఉద్యమించాల్సిన సమ యం ఆసన్నమైందని ఉద్ఘాటించారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ రైతులకు మొండి చేయి చూపే ప్రధాని మోదీని ఇంటికి సాగనంప కతప్ప దన్నారు.ఎన్నోసంవత్స రాలుగా కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించు కున్న కార్మిక చట్టాలను సౌకర్యాలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. హమాలీల భద్రత కోసం చట్టాలు తీసుకురావాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనంచెల్లిం చాలనిడిమాండ్‌చేశారు.ఈ కార్యక్ర మంలో బి.కొత్త కోట ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అష్రఫ్ వల్లి, బయ్యశెట్టి, వలీ,గంగు లప్ప, బాబు,హరి,ఇబ్రహీం ,తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు వ్యాపారులైతే ప్రజలు బిక్షగాళ్ళు అవుతారు

త్రాగు సాగు నీటులకై 6న జరిగే సిపిఐ భిక్షాటనను జయప్రదం చేయండి – సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జరిగే భిక్షాటన కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని శుక్రవారం నాడు స్థానిక పట్టణ కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వ నాథ నాయక్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్వనాధ్ నాయక్ మాట్లాడుతూ మండల ప్రజల దాహార్తిని తీర్చేటటు వంటి రోళ్ళమడుగు నీటి పథకం అర్ధాంతరంగా ఆగిపోయి నాలుగున్నర సంవత్సరం అవుతు న్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే జరికోన ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు మారినా కుడి ఎడమ కాలువలు కు నిధులు తీసుకురావడంలో విఫలం చెందడంతో పాటు కొన్ని వేల ఎకరాల భూములు నీరు లేక బీడులు ఉన్నాయని.. సుండుపల్లి నుండి రాయవరం పింఛ వరకు డబల్ రోడ్డు కు నిధులు మంజూరు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, పట్టణ కేంద్రంలోని ముప్పై పడకల ప్రభుత్వ ఆసు పత్రిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం నాడు జరిగే భిక్షాటన కార్యక్రమం జయప్రదం



చేయాలనిఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు మేధావులు రైతులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య మండల అధ్యక్షులు అఫ్రిద్ లు పాల్గొన్నారు.

## అవమాన భారంతో వివాహిత ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అవమాన భారంతో మదనపల్లె పట్టణం,రామారావు కాలనీకి చెందిన హరినాథ్ భార్య,లక్ష్మీదేవి (35) ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించింది.వివరాల్లోకి వెళితే లక్ష్మీదేవి సొంత ఊరు కొత్తవారిపల్లిపల్లి గ్రామం, దుబ్బిగాని పల్లి నందు తన నానమ్మ నుండి సంక్రమించిన ఆస్తి ఉండటంతో భర్తతో కలసి తరచూ వెళ్లి వచ్చేది.అయితే తన భర్త అయిన హరినాథ్ అంటే తన పుట్టింటి వారికి ఇష్టం లేకపోవడంతో తనసొంత తమ్ముడు మురళి,అక్క బావలను బూతులతో తిట్టడంతో సొంత గ్రామానికి వెళ్లడం మానుకుంది.అయితే ఒకటిన్నర సంవత్సరం క్రితం ఆస్థి కోసం తాము కోర్టును ఆశ్రయించ రన్నారు.ఈ క్రమంలో ఐదు రోజుల క్రితం తన ఆస్తిని మరొకరికి విక్రయిస్తున్నారని తెలిసి సొంత గ్రామానికి వెళ్లగా అక్కడ తన తమ్ముడు,తమ్ముడి భార్య గౌరి మేనత్త భర్త మల్లిఖార్జున తనపై దాడి చేసి కొట్టారన్నారు.ఈ విషయాన్ని భర్తకు తెలిస్తే గొడవలు అవుతాయని చెప్పకుండా ఉండిపోయిం న్నారు.అయినా ఫోన్ ద్వారా బెదిరింపు చర్యలు చేస్తుండటంతో తాలూకా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.పోలీసులు అందరినీ పిలిపించి కోర్టు ద్వారా పరిష్కారం అయ్యేవరకూ ఎవరూ దాని జోలికి పోవద్దని మందలించి పంపారన్నారు.పోలీస్ స్టేషన్ నుండి తన భర్త రామారావు కాలనీ ఆటో స్టాండ్ వద్ద వదలి తిరిగి పనిమీద బయటికి వెళ్లగా తన మేనత్త భర్త అయిన మల్లిఖార్జున తనను దుర్భాషలాడి తనను కొట్టడానికి ప్రయత్నించాడని తెలిపింది.తనను మానసిక క్షోభకు గురి చెయ్యడంతో తట్టుకోలేక ఎలుకల మందు, చీమల మందు కలిపి తాగినట్లు తెలిపింది.ప్రస్తుతం ఆసుపత్రిలో లక్ష్మీదేవి వైద్యం తీసుకుంటోంది.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



**చెన్నూరు మేజర్ న్యూస్:** చెన్నూరు మైనార్టీ కాలనీలోని 3వ వార్డుకు చెందిన రుస్తుం (60) అలాగే అదే కాలనీకి చెందిన ఖుబోధిన్ వవయసు (60) అలాగే నాల్గోవ వార్డు ఏటిగడ్డకు చెందిన జావిద్ ఆక్సిడెంట్ లో చనిపోగాఅంతేకాకుండా 5వ వార్డు చెందిన నూర్ వాళ్ళ అమ్మ మృతి చెందింది. అలాగే తూర్పు హరిజనవాడలో కొండిగారి ఓబు లమ్మ అనారోగ్యంతో చనిపోయింది. ఈ సమాచా రాన్ని వైస్సార్సీపీ మైనార్టీ నాయకులు అన్వర్ బాషా,ఎంపీటీసీ సాదక్ వలీ,గ్రామ పంచాయితీ వైస్ చైర్మన్ జుమన్,కో ఆప్షన్ సభ్యులు వారిష్,మైనార్టీ నాయకులు హస్రత్ లు వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్య క్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకె నిపోవడం జరిగింది.ఆయన వెంటనే స్పందించి ఆ





కుటుంబాలకు తన ప్రగాఢ సాను భూతిని తెలి యజేస్తూ వారి కుటుంబాలకు అన్ని వేళలా అందు బాటులో ఉంటామని తెలియజేస్తూ పోచమరెడ్డి చారి టబుల్ ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు శుక్రవారం ఐదుగురికి 5 వేల రూపాయల చొప్పున ఆర్థికసాయంఅందజేశారు.ఈ సాయం అందచేతలో వైయస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదనడం వైసీపీ చేతకానితనానికి నిదర్శనం



## జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని స్వయంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిబుగ్గనరాజేంద్రప్రసాద్ పేర్కొనడం సిగ్గు చేటని, అది రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఉద్యోగులు జీతాల విషయంలో సంయమనం పాటించాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజన్న ప్రసాద్ ఇచ్చిన ప్రకటనపై శుక్రవారం అన్నమయ్య జిల్లా రాజంపేటలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మలిశెట్టి వెంకటరమణ పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు 1.15 వేల కోట్లు అప్పు చేస్తే రాష్ట్రాన్ని అమ్మివేశారని గొంతు చించుకున్న వైసీపీ నేడు 10 లక్షల కోట్లు రాష్ట్రంపై అప్పుల భారాన్ని మోపి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి వైసిపి ప్రభుత్వం దిగజారిపోయిందని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ ఒక్క మాసం కూడా ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్లు సక్రమంగా ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కక్ష సాధింపు చర్యలు, అవినీతి, ఆరాచకాలకు పెట్టే శ్రద్ద రాష్ట్ర పురోగతిపై పెడితే నేడు ఈ దుస్థితి ఉండేది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు, ఆచారి ,గోపి, చౌడయ్య ,కిషోర్ ,సుబ్బయ్య, జనసేన వీర మహిళ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని 36 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి



ఏవోకు వినతిపత్రం అందిస్తున్న మేకల ఆంజనేయులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** కడప జిల్లాలోని 36 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆర్డీవో కార్యాలయం ఏ ఓ కీ వినతి పత్రం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు అందించారుఅనంతరంఆంజనేయులు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 685 మండలాలు ఉంటే అందులో దాదాపు 400కు పైగా మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కేవలం103 మండలాలను మాత్రమే ప్రకటించడం అన్యాయం అని కనీసం తన సొంత జిల్లాలో 36 మండలాలు ఉంటే ఒక్క మండలాన్ని కూడా కరువు ప్రకటించకపోవడం దారుణమని తక్షణమే కడప జిల్లాలోని 36 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ఏ ఓ శ్రీ అక్బాల్ బాషా కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బిజెపి యస్సీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అనావృష్టి కారణంగా వర్షాలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే అసలు జిల్లాలో కరువులేనట్లు ప్రకటన చేయడం చాలా బాధాకరమని తక్షణమే కడప జిల్లాలోని 36 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిస్వామీ,సలీం పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని రామనపల్లి హరిజనవాడలో శుక్రవారం వడ్లపల్లి ఓబులమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడు టి.గుర్రయ్య మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలు జరుపుటకు అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ 2000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడితో పాటు కార్యదర్శి పి. పెంచలయ్య,కోశాధికారి వై.బ్రహ్మయ్య రామనపల్లి హరిజనవాడ ప్రజలు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది



## టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.పుంగనూరు అల్లర్లలో అధికార పార్టీ పెట్టిన అక్రమ కేసులలో భాగంగా మదనపల్లి సబ్ జైలులో ఉన్న టీడీపీ కార్యకర్తలు వెంకటేష్ యాదవ్,యర్రం నాయుడు,మంజునాథ్ నాయుడు, షామీర్, చెన్నకేశవులకు బెయిలు మంజూరు కావడంతో గురువారం రాత్రి వారు జైలు నుండి విడుదలయ్యారు.దీంతో రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ సబ్ జైలు వద్దకు చేరుకుని వారికి సంఘీభావం తెలిపి మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని అక్రమ కేసులు బనాయించిన పసుపు సైనికులు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు.న్యాయ వ్యవస్థపై తెలుగుదేశం నాయకులకు అపారమైన నమ్మకం ఉందన్నారు.ఇటీవల పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఇంకా అక్రమ కేసుల్లో శిక్షణ అనుభవిస్తున్న పార్టీ కార్యకర్తలందరికీ త్వరలోనే బెయిల్ వస్తుందని ఆయన ధీమా చేశారు.అధికార వైఎస్సార్సీపీ ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ ఎదురొడ్డి నిలబడాలని,ఆ పార్టీని గద్దెదించే అంతవరకు పోరాటం కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్,బావజాన్,మోహన్ రెడ్డి,రాజారెడ్డి, సత్య యాదవ్,శంకర్ రెడ్డి,ఆలం వల్లి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు మంజూరు పట్ల హర్షం,

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విలేకరులకు ఇండ్ల స్థలాలు మంజూరు పట్ల, రైల్వే కోడూరు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో విలేకరులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని మంజూరు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని ,రైల్వే కోడూరు మీడియా సోదరులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు ప్రాంతంలో విలేకరులు గత 20 సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం ,ఎన్నో ఉద్యమాలు చేసిన విషయం విధితమే. అదే విధంగా గత 20 సంవత్సరాల క్రితం ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపట్టి ఎటువంటి న్యాయం జరగలేదని వారు పేర్కొన్నారు. ఎట్టకేలకు వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విలేకరులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

# వైయస్సార్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



## -రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏ.వి. రమణ

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీన రాష్ట్రంలోని కరువు మండలాలను, జిల్లాల ప్రకటనలో వైయస్సార్ కడప జిల్లా లోని మండలాలను ప్రకటించకపోవడం చాలా దారుణమని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ అన్నారు.శుక్రవారం దువ్వూరు మండల తహశీల్దార్ రమకుమారి రైతు సేవా సమితి ఆధ్వర్యంలో సమితి సభ్యులతో కలిసి దువ్వూరు మండలాన్ని, అలాగే కడప జిల్లా మొత్తాన్ని కరువు జిల్లాగా ప్రకటించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అఖిలపక్ష రైతు సంఘాలు, ప్రజా సంఘాలు,గురువారం కడపలో సమావేశమై నాలుగు రోజులపాటు ఎక్కడికి ఆక్కడ మండల కార్యాలయాల్లో నిరసన కార్యక్రమాలు జరపాలని, తదుపరిఈనెల7వతేదీన కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జిల్లాలోని అన్ని మండలాల రైతులు పాల్గొని తమకు జరిగిన నష్టానికి ప్రభుత్వం కరువుజిల్లాగా ప్రకటించి జిల్లాలోనిప్రతిరైతు కుటుంబాలను, ఆదుకునేంత వరకు అఖిలపక్ష రైతు సంఘాలు జరిపే ఉద్యమంలో దువ్వూరు మండల రైతులు కూడా పాల్గొనలన్నారు. దువ్వూరు తాహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏ.వి. రమణ, దువ్వూరు మండల రైతు నాయకులు సీతారాముడు, భాష తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** నేడు శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ చంద్రశేఖర్ తెలిపారు. పట్టణపరిధిలోని రాజారెడ్డినగర్, చింతలమడు గుపల్లి సబ్ స్టేషన్లలో మరమ్మతుల కార్యక్రమ చేపట్టనున్నట్లు చెప్పారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. అలాగే మండలంలోనిఇడుపులపాయ,వీరన్నగట్టుపల్లిగ్రామాల్లోశనివారం ఉదయం 8నుంచి12గంటలవరకు విద్యుత్ విద్యుత్ సరఫరాను నిలిపివేయ నున్నట్లు జేఈ కె.శివ తెలిపారు. ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ ఉండదని, రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# మహిళా సమైక్య నగర మహాసభను జయప్రదం చేయండి

**కడప సిటీ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కడప నగర మూడవ మహాసభ రేపు, ఆదివారం మృత్యుంజయ కుంటలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యురాలు వడ్ల భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 19 వరకు నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర 15 వ మహాసభలు జరుగుతున్నాయన్నారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్దే లక్ష్యంగా, స్వచ్ఛ, సమానత్వం కోసం, మహిళల స్థితిగతుల లో మార్పు కోసం ఏపీ మహిళా సమాఖ్య గత ఎనిమిది దశాబ్దాలకు పైగా పోరాడుతున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల వలన స్త్రీలు పోరాడి సాధించుకున్న హక్కులు ,చట్టాలు నిరు పయోగంగా మారుతున్నాయన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వలన సామాన్య , మధ్యతరగతి కుటుంబాల జీవనం అతలాకుతలమైందన్నారు. దశ వారి మద్య నిషేధం అమలు చేస్తామన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పారని విమర్శించారు. 2029 లో కాకుండా 2024 నుండే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. జాతీయ స్థాయి నుండి రాష్ట్ర ,జిల్లా, నగర,శాఖా మహాసభలు ప్రతి మూడేళ్లకు ఒకసారి జరుగుతాయని ఈ నేపథ్యంలో ఏపీ మహిళా సమాఖ్య



కడప నగర మూడవ మహాసభ ఆదివారం ఉదయం 10 గంటలకు మృత్యుంజయ కుంటలో జరుగుతున్నదని, ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వి. జయలక్ష్మి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఉమాదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మరమ్మతుల కారణంగా ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ కె.శివ తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. దీనిపై రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తమ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జిల్లా ఎస్.పి లతో రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణపైవీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ వర్షన్ అహ్మద్ ఖాన్, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సరళి సజావుగా జరిగేందుకు ఎలెక్టోరల్ రోల్, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, ఈవి ఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎలక్షన్ వ్యయం పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై ప్రణాళిక రచించుకుని ఒక పద్ధతిగా ముందుకు వెళ్లాలన్నారు. అంతే కాకుండా ఈవిఎం లు, వివి ప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్ర పరుచుటకు స్ట్రాంగ్ రూమ్ లు పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు. సాధారణ ఎన్నికలలో ముఖ్యంగా లా అండ్ ఆర్డర్, చెక్ పోస్టు ల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ. రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావ రణంలో జరిగేందుకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికలప్రధానఅధికారికి సూచించారు. అన్నమయ్య నూతన జిల్లాలో మొదటి సారిగా నిర్వహించే సార్వత్రిక ఎన్నికలలో ఎటు వంటి చిన్న పొరపాటు జర గకుండా జిల్లా యంత్రాంగం మొత్తం సమన వ్యయంతో పని చేయాలని అధికారు లకు సూచించారు. ఓటరు జాబితాకు సంబంధించి ఎటువంటి విమర్శలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలోసమస్యాత్మకపోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్,అసెంబ్లీనియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్లాన్, తదితర అంశాలు పాటిష్టంగా ఉండాలన్నారు. 2024సార్వత్రిక ఎన్నికలను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకొని విజయవంతం చేయాలన్నారు.

# విస్తరణలో హజరత్ రసూల్ షా వలీ దర్గా పవిత్రతను కాపాడండి

### – కడప కమిషనర్‌కు కాంగ్రెస్ నేత అలీ ఖాన్ వినతి

**కడప సిటీ మేజర్ న్యూస్ :** కడప నగరంలోని కాగితాల పెంటలో వెలసిన హజరత్ బీర్ ఓ ముర్షద్ రసూల్ షావలి దర్గా పవిత్రతను కాపాడాల్సిన అవసరం ఉందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు మహమ్మద్ అలీ ఖాన్ దర్గా ప్రతినిధులు మత గురువులు శుక్రవారం సాయంత్రం కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు విన్నవించారు ఈ సందర్భంగా కమిషనర్ దృష్టికి పలు విషయాలను తీసుకువెళ్లారు సదరు దర్గా పవిత్రతను రోడ్డు విస్తరణలో భాగంగా కాపాడటమే కాకుండా దర్గాకు సంబంధించిన రూములను తొలగించ రాదని కోరారు దర్గా నిర్వహణ ఉరుసు ఉత్సవాలు సదరు రెండు రూముల ద్వారానే సమకూరుతుందని కమిషనర్ వివరించారు అంతేకాకుండా కుల మతాలకతీతంగా అన్యవర్గాల ప్రజలు సదర్ దర్గాను ప్రతిరోజు భక్తి ప్రవర్తలతో సందర్శిస్తుంటారని తెలిపారు రోడ్డు విస్తరణలో భాగంగా కార్పొరేషన్ చేపడుతున్న పనులు లో దర్గా పవిత్రతతో పాటుగా దర్గాకు సంబంధించిన ఆస్తిని కూడా కాపాడాల్సిందని కోరారు దీనిపై కమిషనర్ సూర్యచంద్ర ప్రవీణ్ స్పందిస్తూ తాను మంగళవారం మరోసారిదర్గా,దానిపరిసరప్రాంతాలను సందర్శించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చలో హైదరాబాద్ మాదిగల మహాసభను విజయవంతం చేద్దాం...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ప్రతాప్ కుమార్, ఎం ఎస్ పి నియోజకవర్గ కో ఇన్చార్జి తిరుపాల్ మాదిగలు నవంబర్ 11న చలో హైదరాబాద్ మాదిగ ఉపకులాల విశ్వరూప మహా సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 11వ తేదీ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభకు భారీగా తరలివల్లి సభను విజయవంతం చేద్దామని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అనేక పోరాటాలు చేస్తూనే ఉన్నదన్నారు. హైదరాబాదులో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఇప్పటికే అనేకసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ కోసం అనేకసార్లు కమిషనర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామం నుండి మాదిగలు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలి వెళ్లేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శ్రీరాములు, మండల నాయకులు విజయ్ కుమార్, తోపు రమణ,అంజి,చెన్నకేశవులుతదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించండి

### ప్రజలకు పూర్వ వైభవం లభిస్తుంది - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీ గెలిపించి ఆదరించాలని ప్రజలను అభ్యర్థించారు అనంతరం భూపేష్ రెడ్డిజమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ నందు బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి ఇప్పటికే నాలుగున్నర సంవత్సరం పూర్తిగా అవుతుంది ఇప్పటివరకు పేదవారికి ఒక ఇల్లు కూడా ఇవ్వని ఈ ప్రభుత్వం మనకు అవసరమా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రంజాన్ తోఫా క్రిస్మస్ కానుక సంక్రాంతి కానుక పేద ప్రజలకు ఇచ్చేవారు ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వంలో పేద వారికి ఒక్క బియ్యం తప్ప ఏమి ఇవ్వడం లేదు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే పేద బడుగు బలహీన వర్గాలు బాగుపడతాయి రానున్న ఎలక్షన్లలో అభి వృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా చూసుకునే చంద్ర బాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకుందాం అలాగే తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరడం జరిగింది. పేద మధ్యతరగతి వారిని ఇంటి పన్ను, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలతో వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బంది పలు చేస్తుంది. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, బాలపుల్లారెడ్డి, మల్లికార్జున,రాయల్ కిరణ్, ప్రసాదు ,హుస్సేన్ పీరా, నాగూర్ భాషా, షరీఫ్, రఫీ, కిషోర్, హృషికేశవరెడ్డి, భాస్కర్, గురవయ్య, మస్తాన్, రెడ్డప్ప, బ్రహ్మయ్య, సోమశేఖర్, శేఖర్ గురుశేఖర్, నజీర్, దాసరి ప్రసాద్, వెంకటేష్, షబ్బీర్, రఫీ, బుచ్చిరెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేంద్ర, బలరాముడు, పెదరాయుడు, నరసింహ, నాగార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆత్మహత్యకు యత్నించిన యువకుడు శుక్రవారం బెంగుళూరులో మృతి చెందాడు. ఇందుకు సంబందించి మదనపల్లి తాలుక పోలీసుల కథనం.. మండలంలోని కొండామారిపల్లి పంచాయతీ, ఇసుకనూతి పల్లికి చెందిన జేసిబి రెడ్డెప్ప కొడుకు శ్రీకాంత్ (22) గత ఆదివారం ఊరికి సమీపంలో విషం తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడగా కుటుంబీకులు స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో వెంటనే బెంగుళూరుకు వెళ్ళగా అక్కడ వైద్యం పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఘటనపై మదనపల్లి తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టులకు 3 సెట్ల ఇళ్ల స్థలాల పట్ల హర్షం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పనిచేస్తున్న అక్రిడేటెడ్ జర్నలిస్టు లందరికీ ఇళ్ల స్థలాలను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్రమంత్రిమండలికి, ముఖ్యమంత్రివైఎస్‌జగన్ మోహనరెడ్డికి, పులివెందుల ప్రాంతవాసి జె9 న్యూస్ చానెల్ అధినేత్రి భవ్య దొండ్లవాగు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ఎత్తి చూపి, దిశానిర్దేశం చేసే జర్నలిస్టులు, వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి, వారికి కూడా సొంత ఇంటి భాగ్యాన్ని కల్పించేందుకు నిర్ణయించడం అభినందనీయమనిపేర్కొన్నారు. వివిధవర్గాలసంక్షేమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి,ప్రజాస్వామ్యమనుగడకుమూలస్తంభాలైన పాత్రికేయుల సంక్షేమానికికూడాముందుకురావడంపట్లహర్షం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టులకుఈసందర్భంగాభవ్యదొండ్లవాగుఅభినందనలు తెలియజేశారు.

## బొలెరో ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఓ బొలెరో డ్రైవర్ రెండు బైకులను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తండ్రి కూతిరితో పాటు భార్య భర్తలు గాయపడ్డారు. గుర్రంకొండలో గురువారం రాత్రి జరిగిన ఘటనపై.. మండలంలోని గుర్రంకొండ-కడప రోడ్డులో ఓ బొలెరో స్పీడుగా వెళ్లి ముందు వెళుతున్న రెండు బైకులను ఢీకొంది. ఈ ఘటనలో గుర్రంకొండకు చెందిన తండ్రి కూతురు గీత, నాగరాజ, అలాగే సరిమడుగు దంపతులు శ్రీనివాసులు, అక్కయ్య తీవ్రంగా గాయపడగా వారిని 108లో జిల్లా ఆస్పత్రిలో చేరారు. ఘటనపై గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విజయవాడ మహిళ
## బి.కొత్తకోటలో ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** విజయవాడ మహిళ బి.కొత్తకోటలో ఆత్మ హత్యయత్నంకు పాల్పడి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చేరింది. ఘటనపై బి.కొత్తకోట పోలీసుల కథనం.. విజయవాడ ఆంటే కాలనీకి చెందిన గణేష్ తన భార్య అశ్వని(31)కి ఆరోగ్యం బాగా లేకపోవడంతో బంధువుల సలహా మేరకు వైద్యం చేయించానికి బి. కొత్తకోటలోని ఒ భూత వైద్యుడి వద్దకు రెండు రోజుల క్రితం వచ్చారు. బి.కొత్తకోటలోని భూత వైద్యుడి వద్ద వైద్యం చేయించిన కొంత సేపటికే అశ్వని నిద్దర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా గమనించి ఆమెను వెంటనే మదనపల్లి జిల్లాఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటోంది. ఘటనపై బి కొత్తకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



# ఘనంగా మాజీ సర్పంచ్ తృతీయ వర్ధంతి

– పలువురు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరు..

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండలంలోని గిడ్డంగి వారిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, శ్రీసాయి రజిత గ్యాస్ ఏజెన్సీ అధినేత్రి, జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి సతీమణి మాచిరెడ్డి రాధికరెడ్డి తృతీయ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆమె నివాస గృహంలో పలువురు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హజరై ఆమె చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, వైకాపా రాష్ట్రనేత ఆర్.వేణుగోపాల్, ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రీ, ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా, సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ, హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఆయా ప్రజాప్రతినిధులతో పాటు విద్యుత్ శాఖ ఓఎస్డీ శ్రీనివాసులు, ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి, పిఆర్ డీఈ రవిచంద్రారెడ్డి, ఏఈ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ డీఇఇలు శ్రీకాంత్, గురుమోహన్ రెడ్డి, తాళ్లపల్లి పిహెచ్సి డాక్టర్ స్వాతిసాయి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రమేష్ రెడ్డి, పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి, ఆర్‌అండ్ బీ డీఇ చంద్రశేఖర్ రెడ్డి, ఏఇ రమణ, వ్యవసా యశాఖ ఏఓ రాజేంద్ర ప్రసాద్, రూరల్ సీఐ గోవింద్ రెడ్డి, పట్టణసిఐచాంద్‌బాషా,ఎస్సైలు తిరుపాల్ నాయక్, రంగారావు, ఎంఇఓలు బంది వీరారెడ్డి, స్టాలిన్ ఐజాక్, ఆయా శాఖల అధికా రులు, సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ రాధికరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జడ్పీటీసీ కుటుంబసభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మదనపల్లి మహిళ బెంగళూరు రోడ్డు ప్రమాదంలో మృతి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లె మండల మహిళ బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడింది. ఇందుకు సంబంధించి శుక్రవారం మదనపల్లి తాలూకా పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని బోడిమల్లుదిన్నెకు చెందిన షాజహాన్ భార్య రుకియా (30) బెంగళూరులోగురువారంజరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. రుకియా బంధువులతో కలసి బెంగుళూరులోని ఓ ఆసుపత్రికి వెళ్లింది. ఈక్రమంలో అక్కడరోడ్డుదాటుతుండగాలారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే చనిపోయింది. ఘటనపై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని మదనపల్లి మండలంలోని బోడుమల్లి ఢిల్లీలో ఉంటున్న మృతురాలి కుటుంబ సభ్యులకు తాలుక పోలీసుల ద్వారా సమాచారాన్ని చేరవేశారు.

# నవంబర్ 8న తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

– గోడపత్రికలు ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని,విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేయకూడదని నవంబర్ 8న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.నరసింహ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి కె.వినయ్ లు పిలుపునిచ్చారు.బంద్‌కు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం బి.టి.కళాశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కుపరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దానికిపైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న,ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితమయ్యాయన్నారు.బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకస్థాపన చేసిన ప్రభుత్వం,తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు,నిర్మాణం పూర్తి చేస్తామని హామిలు మాత్రం ఇస్తూ,చేస్తూ వస్తున్నాయని,చివరికి,తక్కువ సామర్థ్యంతో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకుస్తాపన చేసిందన్నారు. డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబిఏ,ఏంసిఏ చదువుకున్న యువత బెంగుళూరు,చెన్నై,హైదరాబాద్ నగరాలకు వలస వెళుతున్నారని,ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమ పూర్తతే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుం దన్నారు.ఇప్పటికే నీళ్లులేక వర్షాలు లేక కరువుతో వున్నా ఈ ప్రాంతం కడప ఉక్కు పరిశ్రమా వస్తే భారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు.ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఇక్కడే వేలాది మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.అందుకోసం విద్యార్థులు, యువకులు కలిసి నవంబర్ 8న జరిగే బంద్ ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కే తలమాణికంగా ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్రం సిద్దపండిదని,అయితే ఛత్తిస్ ఘడ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని కేంద్ర బిజెపి నాయకత్వం అక్కడ దొరికే ఇనుప ఖనిజంతో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో నిర్మిస్తామని ఎన్నికల వేళ హామీ గతవారం ఇచ్చిందన్నారు.కాబట్టి ఇదంతా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయాలా కోసం కార్పొరేట్ వ్యక్తుల కోసం విశాఖ ఉక్కును బలిచేస్తున్నారని,దీని తిప్పి కొట్టెందుకు నవంబర్ 8న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు,ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ సహాయకార్యదర్శికమలాకర్,కార్తీక్, ముఖేష్, నరసింహులు, హరి, భరత్,రెడ్డి రాణి,శ్రావణి,తేజస్విని,రాజ్ కుమార్,పావని,విశ్వ,తదితురులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల పిల్లలకు 5 శాతం రాయితీ



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** డిల్లీ పబ్లిక్ స్కూల్ లో సైనికులు, మాజీ సైనికుల పిల్లలకు ఫీజులో 5 శాతం రాయితీ కల్పిస్తూ స్కూల్ ఛైర్మన్ హామీ ఇచ్చారని సైనిక సంక్షేమ సంఘం ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం సైనికులుమాజీ సైనికుల పిల్లలకు స్కూల్ ఫీజు లో రాయితీ కల్పించాలని చైర్మన్ డిల్లీ పబ్లిక్ స్కూల్ పల్లవోలుకు వినతి పత్రం సమర్పించగా, వెంటనే చైర్మన్ వేపరాల జయ చంద్రా రెడ్డి సాను కూలంగా స్పందించి ఇది ఇంటర్నేషనల్ స్టాండర్స్ స్కూల్ కాబట్టి ఎక్కువ రాయితీ కల్పించలేము కానీ మన సైనికుల కోసం అయిదు పర్సంటు రాయితీకల్పిస్తామని ఆయన హామీఇచ్చారని వివరించారు. కావున సైనికులు, మాజీసైనికులుఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడ్వయిజర్‌నెల్సన్,మెంబర్లు సుబ్బారెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న స్వీట్ వ్యాపారి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి టౌన్ వేంపల్లి రోడ్డు స్వీట్ బేకరీ వద్ద తనకు దొరికిన 50 వేల రూపాయలను పోగొట్టుకున్న మహిళకు ఎస్సై సమక్షంలో అందజేసి నిజాయితీని చాటుకున్నారు. పందిళ్ళపల్లి గ్రామం కుప్పం వాండ్లపల్లి చెందిన కుప్పం కాంతమ్మ లక్కిరెడ్డిపల్లి బ్యాంకు నందు డ్వాక్రా డబ్బులు 50000 రూపాయలు విత్ డ్రా చేసుకుని వేంపల్లి రోడ్ స్వీట్ షాప్ నందు స్వీట్స్ కొనుగోలు చేసి 50 వేల రూపాయలు పోగొట్టుకున్నారు. ఆ దారిన వెళుతున్న ఓం కుమార్ (ఉమెద్ సింహ్ రాజ్ పురొహిథ్ ) కు ఆ డబ్బులు దొరకగా ఎస్సై సమక్షంలో 50వేల రూపాయలు కాంతమ్మకు అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రెడ్డి ఓం కుమార్ ను అభి నందించారు. బి ఎస్ఐ మాట్లాడుతూ ఏవైనా విలువైన వస్తువులు డబ్బులు పోగొట్టుకున్న వారికి అందజేసి ఉత్తమ పౌరులుగా మెలగాలని అన్నారు.

# నేడు గడియారం వేంకట శేష శాస్త్రి పోస్ట్ ఆఫీస్‌లో తపాలా కవర్ ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పోస్టల్ డివిజన్ పరిధి లోని ప్రొద్దుటూరు హెడ్ పోస్టాఫీసు నందు నేడు గడియారం వేంకట శేష శాస్త్రి పై పైన తపాలా శాఖ ఆమోదం మేరకు ప్రత్యేక తపాలా కవరు ను విడుదల చేయనున్నట్లు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్( అడిషనల్ ఛార్జ్) జి. రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, బహుముఖ ప్రతిభాశాలిగా, కవిగా, అవధాని మరియు విమర్శకులుగా తెలుగు సాహిత్య రంగంలో విశిష్ట సేవలందించి, తన రచనలతో జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రొద్దుటూరు వాసి అయిన గడియారం వేంకట శేష శాస్త్రిపై ప్రత్యేక తపాలా కవరు విడుదలకై వారీ కుటుంబ సభ్యులు చేసుకున్న దరఖాస్తుకు తపాలా శాఖ ఆమోదం మేరకు ప్రత్యేక తపాలా కవరు ను విడుదల చేయనుండడం సంతోషదా యకం అని అన్నారు. పోస్టల్‌శాఖసాంప్రదాయకంగావిడుదలచేసే ప్రత్యేక తపాలా కవరు యొక్క ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ ఆ శాఖ విడుదల చేసే ప్రత్యేక పోస్టల్ స్టాంపు తర్వాత మళ్లీ అంత ప్రాముఖ్యత, గుర్తింపు ప్రత్యేక తపాలా కవరుకు కలదని వివరించారు. గడియారం వేంకట శేష శాస్త్రి పై విడుదల చేసే ప్రత్యేక తపాలాకవర్,నేటినుంచిప్రొద్దుటూర్‌హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు విక్రయించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున, గడియారం శేషశాస్త్రిఅభిమానులు,ఫిలాటలిస్టులు ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగంచుకోవాలని ఆయన తెలిపారు.

# విద్యార్థుల్లో విద్యాసాధన సామర్థ్యం

– పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ..






**వల్లూరు మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో విద్య సాధన సామర్థ్యాన్ని గణించేందుకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే (ఎన్ఎసి) లో భాగంగా పరీక్షలు నిర్వహించినట్లు వల్లూరు మండల విద్యాశాఖ అధికారి లీలమ్మ తెలిపారు, శుక్రవారం మండలంలోని ఏపీ మోడల్, జడ్పీ ఉన్నత, కేజీబివి, ఆర్ సి ఎం యు పిఎస్, ఎంపీ పిఎస్ వేదాస్ పబ్లిక్ స్కూల్ శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ పరీక్షలు జరిగాయన్నారు. 3,6,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ విద్య సాధన సామర్థ్య పరీక్షలు జరిగాయి అన్నారు ఈ పరీక్షల్లో మండలానికి అంతటికి కలిపి 429 మంది విద్యార్థులు హాజరయ్యారు అన్నారు పరీక్ష విధానం ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించా మన్నారు ఈపరీక్షల ఆధారంగా ఆయా పాఠశాలలకు రాష్ట్రం జిల్లా మండలాల వారీగా గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ పరీక్షల్లో శ్రీహరి డిగ్రీ కళాశాల విద్యార్థులనుఇన్వోజె లెటర్ గా 27 మందిని నియమించడం జరిగిందన్నారు.

# మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన టిడిపి యువనేత మండిపల్లి

**రాయచోటి, మేజర్‌న్యూస్:** రాయచోటి నియోజకవర్గ పరిధిలోని చిన్నమండెం మండలనివాసి మాజీ సర్పంచ్ షేక్. నూర్ భాషా ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురై గత కొన్ని రోజులు రోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు, మొండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం నూర్ భాషా ఇంటి వద్దకు వెళ్లి పరామర్శిం చారు. మీకు ఎటువంటి సహాయ సహకారం కావాలన్న నేనున్నా అంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత రాంప్రసాద్ రెడ్డి వెంట పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**కాశి నాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం గంగనపల్లి గ్రామంలో ఉన్నటువంటి ఆర్సీఎం స్కూల్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నటువంటి జోజప్ప యొక్క ఆధ్వర్యంలో పిల్లల భవిష్యత్తుకు పిల్లలో ఒక ఉన్నతమైనటువంటి స్థితికి ఎదగడానికి కృషి చేస్తున్నటువంటి అలాంటి ఉపాధ్యాయులను మనం ఎప్పటికీ కూడా మర్చిపోకూడదని మరొక్కసారి రుజువు చేయడం జరిగింది కాబట్టి పిల్లలు యొక్క ఉన్నతమైనటువంటి స్థితికి ఎదగడానికి పిల్లల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఇలాంటి కృషి చేస్తున్నటువంటి ఉపాధ్యాయులను తప్పక ఈ ప్రభుత్వం గుర్తించాలని మనస్ఫూర్తిగా ఇలాంటి ఉపాధ్యాయుడు ఉంటే పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో నడుస్తుందని గ్రామ ప్రజలు ఆరోపించారు

